RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 44 మంగళవారం, మార్చి 12, 2024 పేజీలు : 4

### డ్రగ్స్ పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

డ్రగ్స్ విక్రయిస్తున్న పలు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేసి డ్రగ్స్ విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను పట్టుకున్నారు. ఎస్ఓటి పోలీసులు తనిఖీల్లో 4.4 కేజీల గంజాయి, ఎల్ఎస్డీ పేపర్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నాలుగు ప్రాంతాల్లో సోదాలు చేసిన సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు డ్రగ్స్, గంజాయిని సీజ్ చేశారు. అల్లాపూర్‌లో 1.9 కేజీల గంజాయిని , బల్కంపేట్ ఎల్లమ్మ టెంపుల్ వద్ద ఎల్ఎస్డీ డ్రగ్‌ను పట్టుకున్నారు. అత్తాపూర్‌లోని డీమార్ట్ వద్ద ఆటోలో పెట్టుకొని గంజాయి అమ్ముతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నుంచి 2010 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు. నాలుగు కేసుల్లో ఐదు మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

## నేను గేట్లు తెరిస్తే...

# బిఆర్ఎస్‌లో ఎవరూ మిగలరు

## : సిఎం రేవంత్



**ఖమ్మం మార్చి, 11 :** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కైయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఖమ్మం జిల్లా మణుగూరులో కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో సిఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపిపై విమర్శలు చేశారు. 1969 ఉద్యమం ఖమ్మంలోనే పురుడు పోసుకుంది.. ఈ ఉద్యమం స్ఫూర్తితోనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ జిల్లాకు కాంగ్రెస్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని.. 24 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణం చేశారని తెలిపారు. మాటిస్తే సోనియా గాంధీ..వెనక్కి వెళ్లరన్నారు సిఎం. ఈ ప్రాంతం నుంచి వచ్చిన భట్టీ, తుమ్మల, పొంగులేటి కేబినేట్ లో కీలకంగా ఉన్నారని... భూమిలేని పేదలను ఆదుకునే బాధ్యత మా పై ఉందన్నారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తామని రేవంత్ చెప్పారు. రూ.400 సిలిండర్‌ను రూ.1200లకు పెంచారని.. బిఆర్ఎస్, బిజెపి కలిసి పేద ఆడబిడ్డల సొమ్మును అప్పనంగా దోచుకు న్నారని దుయ్యబట్టారు. మా ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే.. కెసిఆర్ కుటుంబం ఓర్వలేక మాపై శాపనార్థాలు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత మా ప్రభుత్వాన్ని కూలుస్తారంట.. బిజెపి, బిఆర్ఎస్ మా ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర చేస్తున్నారని.. ఎనిమిది స్థానాలతో బిజెపి ఎలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని ప్రశ్నించారు. మోడీ, ఖేడీలు కలిసి కుట్ర చేస్తే చూస్తూ ఊరుకోం.. మేము గేట్లు తెరిస్తే బిఆర్ఎస్ లో ఎవ్వరూ మిగలరన్నారు. రెండు పార్టీలు అవగహనతోనే సీట్లు ప్రకటించారని చెప్పారు. బిఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితి.. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## కేంద్ర ప్రభుత్వం...

# కీలక నిర్ణయం....

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టాన్నిఅమల్లోకి తీసుకొచ్చింది. ఈ చట్టం నియమ నిబంధనలను కేంద్ర హోంశాఖ సోమవారం నోటిఫై చేసింది. కాగా, కేంద్ర ప్రభుత్వం 2019 డిసెంబర్‌లోనే పౌరసత్వ సవరణ చట్టానికి సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపచేసుకొన్నది. మతపరమైన హింస కారణంగా 2014, డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రిస్టియన్ మతస్తులకు పౌరసత్వం ఇచ్చేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే 1955 పౌరసత్వ చట్టాన్ని సవరిస్తూ తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంలో ముస్లింలను మినహాయించడం వివాదానికి దారితీసింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందే ఈ సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్‌ను బీజేపీ సర్కారు తెరపైకి తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తడంతో సీఏఏ అమలును తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అప్పట్లో కేంద్రం ప్రకటించింది. తాజాగా ఇప్పుడు కూడా లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రం పౌరసత్వ సవరణ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఆ మేరకు నిబంధనలను నోటిఫై చేసింది. ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పాటు కేంద్రమంత్రులు సైతం ఎన్నికలకు ముందే సీసీఏను అమలులోకి తీసుకువస్తామని ప్రకటించారు. ఆ మేరకు ఇప్పుడు సీఏఏ అమల్లోకి వచ్చింది.

### అమల్లోకి పౌరసత్వ సవరణ చట్టం




## గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకు కూడా

# పట్టాలు ఇస్తున్నాం

కొత్తగూడెం భద్రాద్రి: సొంతింటి కల సాకారం కోసం పదేళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ పర్యటిస్తున్నారు. భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మోడల్‌ను సిఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భట్టి ప్రసంగించారు. మరో కీలక పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని, గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకు



కూడా పట్టాలు ఇస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లలో పేదవాడికి సొంతిల్లు ఇవ్వలేకపోయిందని భట్టి దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజల బాధలు చూసే ఆరు గ్యారంటీలు ప్రకటించామని, ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అందిస్తున్నామని భట్టి తెలిపారు.

# నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తాం: రేవంత్ రెడ్డి

**కొత్తగూడెం భద్రాద్రి మార్చి, 11 :** పేదల కష్టాలు చూసి ఆనాడు దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఈ ఇళ్లను ప్రారంభించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పేదల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇండ్లు అని, ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమం అని పేర్కొన్నారు. మణుగూరులో ఇందిరమ్మ ఇంటి మోడల్‌ను సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. భద్రాద్రి రాములోరి ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామన్నారు. తెలంగాణలో నాలుగున్నర లక్షల ఇండ్లు ఇవ్వబోతున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని చెప్పారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి నిర్వహణ మహిళ చేతిలో ఉంటే ఆ ఇల్లు బాగుంటుందని, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ చెప్పిందే చెప్పి పదేళ్లు పేద ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. పేదల కలల మీద కెసిఆర్ ఓట్ల వ్యాపారం చేశారని, విశాలమైన ఇళ్లు ఇస్తామంటూ పేదలను కెసిఆర్ మోసం చేశారని మండిపడ్డారు. గత ఎన్నికలలో బిఆర్ఎస్‌ను బొందపెట్టి ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని మెచ్చుకున్నారు. మొదటి నుంచి కెసిఆర్‌ను ఖమ్మం ప్రజలు నమ్మలేదని, 2014, 2018, 2023లో బిఆర్ఎస్‌కు ఖమ్మం ప్రజలు ఒక్క సీటు కట్టబెట్టారన్నారు. రూ.500లకే సిలిండర్‌ను మహిళలకు ఇస్తున్నామని రేవంత్ తెలియజేశారు.

# ఈ నెల 16వ తేదీ నుంచి మూడు రోజులు ప్రధాని మోడీ పర్యటన

హైదరాబాద్: రాష్ట్రంలో మెజార్టీ పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించేందుకు కమలనాథులు ఎన్నికల ప్రచారానికి నడుం బిగించారు. అందులో భాగంగా ఆపార్టీ అగ్రనేతలు వరుస పర్యటనలకు ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 15వ తేదీ నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణలో ఈ నెల 16,17,18వ తేదీల్లో మోడీ పర్యటించే అవకాశాలు ఉన్నట్లు మూడు బహిరంగ సభల్లో పాల్గొనేలా పార్టీ వర్గాలు ప్రణాళికలు రచిస్తున్నాయి. జగిత్యాల, నాగర్ కర్నూల్, మల్కాజిగిరిలో సభలు నిర్వహించాలని పార్టీ భావిస్తోంది. మూడు లోక్‌సభ స్థానాలు సమన్వయం చేసేలా ఒక్కో సభ పెట్టాలని పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నెల 4,5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన పర్యటన కాషాయ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఎన్నికల



షెడ్యూల్ తరువాత పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు కానుంది. ఏయే తేదీల్లో పర్యటించాలనే అంశంపై కసరత్తు జరుగుతోంది. మోడీ మూడు రోజుల పర్యటనల్లో భాగంగా చివరి రోజు హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ల పరిధిలో భారీ రోడ్ షో నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రెండు పార్లమెంట్ స్థానాల పరిధిలో ఓటర్లను తమ వైపునకు తిప్పుకోవడంపై కాషాయ పెద్దలు దృష్టి సారించారు.

## పార్లమెంటు, ఎంఎల్‌సి ఎన్నికల్లోనూ...

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**హైదరాబాద్ మార్చి, 11 :** రాబోయే పార్లమెంట్, ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే మళ్లీ పునరావృతం కానున్నాయని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. షాద్ నగర్ బైపాస్ రోడ్ లో ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యం లో కొందుర్గు ఎంపీపీ గోపాల్ తో పాటు ఇద్దరు ఎంపీటీసీలు బిఆర్ఎస్‌ను వీడి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి వారికి కాంగ్రెస్ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... గడిచిన పదేండ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు రంగుల కల చూపించిందని, అందుకే తెలంగాణ ప్రజలు అస్తవ్యస్త, అవినీతి, అప్రజాస్వామిక బిఆర్ఎస్ ప్రభుత్వానికి పాతరేసి, కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని





అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోందని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని తెలిపారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎంఎల్‌సీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్, వనపర్తి ఎంఎల్‌ఏ మేఘరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ అరుణాచల్ పర్యటన...

# తప్పుబట్టిన చైనా

బీజింగ్: ప్రధాని నరేంద్ర మోడీ అరుణాచల్ ప్రదేశ్ పర్యటనను చైనా తప్పుపట్టింది. భారతదేశానికి దౌత్యపరంగా తన నిరసన తెలిపింది. భారతదేశ చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత సంక్లిష్టం చేస్తాయని చైనా అధికారికంగా విమర్శించింది. గతవారం ప్రధాని మోడీ అరుణాచల్ ప్రదేశ్ పర్యటనకు వెళ్లారు. ప్రధాని మోడీ శనివారం అరుణాచల్ ప్రదేశ్‌లో 13,000 అడుగుల ఎత్తున నిర్మితమైన అత్యంత కీలకమైన వ్యూహాత్మక సెలా టన్నెల్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాంతంలో భారతీయ సేనల కదలికలు మరింత సులువు అయ్యేందుకు, ప్రత్యేకించి ప్రాధాన్యతల భౌగోళిక ప్రాంతంలో ఉన్న తవాంగ్‌కు అన్ని కాలాల్లోనే మార్గ రవాణా అనుసంధానం ఏర్పడుతుంది. అరుణాచల్ ప్రదేశ్ తమదే అని చైనా చాలాకాలంగా



వాదిస్తోంది. ఈ ప్రాంతం తమకు సౌత్ టిబెట్ వంటిదని చెపుతూ వస్తోంది. చైనా ఈ ప్రాంతాన్ని తమ భాషలో జాంగ్‌నాన్ అని వ్యవహరిస్తోంది. ఈ ప్రాంతంలో భారతీయ నేతలు ఎవరు పర్యటించినా నిరసన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో ఇప్పుడు దౌత్యపరంగా ప్రధాని మోడీ అరుణాచల్ ప్రదేశ్ సందర్శనను తప్పుపట్టింది. ఈ ప్రాంతం తమదే అని చైనా అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ ఇప్పుడు స్పష్టం చేశారు.

## సంపాదకీయం

# నూట అరవై ఏడేళ్ల క్రితం....!

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో పనిగంటల తగ్గింపు కోసం, పని ప్రదేశాల్లో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం ఇవ్వాలని 1857 మార్చి 8న యువతులు తొలి అడుగు వేశారు. ఇది 146 మంది కాల్చివేతకు దారి తీసింది. ఈ వీర నారీమణుల బలిదానం ఆధునిక మహిళల అభ్యున్నతికి, తదుపరి సాధించిన సాధికారతకి, విజయాలకి, విశ్వాసాలకి స్ఫూర్తిగా నిలిచింది. 'కమ్యూనిస్టు భూతాన్ని' ప్రపంచం నుంచే తరిమేయాలని భావించిన అమెరికా గడ్డపైనే స్త్రీ కార్మికులు చేసిన గర్జన విజయం సాధించటమే గాక, అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా మార్చి 8ని నిలిపింది. ఇవే సమస్యలపై పురుష కార్మికులు చేసిన ఉద్యమానికి మే 1 ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే)గా అవతరించింది. ఇలా స్త్రీ, పురుష కార్మికుల దీక్షా దినాలకి అమెరికా గడ్డ వేదికగా మారింది. ఆకలి కడుపులతో చావటం కన్నా పోరాడుతూ చావటం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన ఈ యువతుల్ని బయటకు వెళ్లకుండా గేట్లు మూసివేసి కాల్పులు జరిపిన యాజమాన్యాల కర్కశత్వం చూసి మహిళాలోకమే కాదు యావత్ మానవజాతి నివ్వెరపోయింది. భవిష్యత్ పోరాటాలకు స్త్రీ జాతిని ఈ సంఘటన సమాయత్తం చేసింది. 1910లో కోపెన్‌హెగెన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సు ఈ రోజుని శ్రామిక మహిళా దినోత్సవంగా జరపాలని పిలుపునిచ్చింది. చాలాకాలం తర్వాత 1975లో దీన్ని ఆమోదించి మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించగా, భారతదేశం కూడా దీన్ని పాటిస్తోంది. సుదీర్ఘకాలం జరిగిన ఈ కృషిలో జర్మన్ కమ్యూనిస్టు నాయకురాళ్ళు క్లారా జెట్కిన్, రోజా లగ్జెంబర్గ్, కారల్ మార్క్స్ కుమార్తె ఎలినార్, సోవియట్ తొలి మహిళా మంత్రి కొల్లంతోయ్‌ల పాత్ర ఉంది. 1917లో జారు పతనంతో ఏర్పడిన సోవియట్ యూనియన్ మహిళలకు ఓటు హక్కు ఇవ్వటంతో పాటు చట్టసభలకు కూడా వారిని ఎన్నిక చేసింది. దీంతో 1917లోనే నార్వే, డెన్మార్క్‌లు, 1918లో ఇంగ్లండ్, 1920లో అమెరికా మహిళలకు ఓటుహక్కు కల్పించాయి. అయినా చట్టసభల్లో స్త్రీల ప్రాతినిధ్యం అభివృద్ధి చెందిన దేశాలుగా చెప్పుకొనే వాటిలో ఆశించిన స్థాయిలో పెరగలేదు. మనదేశం అయితే గత సంవత్సరం గణాంకాలలో 193 దేశాల సూచీలో 143వ స్థానంలో ఉంది. 1996లో రాజ్యసభ ఆమోదించిన మూడోవంతు రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో నెగ్గటానికి 27 సంవత్సరాలు పట్టటం మహిళల పట్ల మన అధికార రాజకీయ పక్షాలకున్న అభిమానంలోని డొల్లతనాన్ని ఎత్తి చూపుతుంది. మహిళల అభ్యున్నతికోసంగా చెప్పబడే అనేక చట్టాలు – బాల్య వివాహాల నిషేధ చట్టం (1922), ప్రత్యేక వివాహ చట్టం (1955), వరకట్న నిరోధక చట్టం (1961), సమాన పనికి సమాన వేతనం చట్టం (1976), కుటుంబ కోర్టు చట్టం (1984), మహిళల్ని అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం (1986), ఆస్తి హక్కులో సమాన హక్కు (1986), భ్రూణ హత్యల నిరోధక చట్టం (1994), ర్యాగింగ్ నిరోధక చట్టం (1997), గృహహింస నిరోధక చట్టం (2005), ఇవిగాక ఐపీసీలో 498(ఎ), 376, 354 లాంటి చట్టాలేగాక, 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్త్రీలకు రిజర్వేషన్ కల్పించటం లాంటి అనేక చట్టాలు రూపొందించినా కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థల్లో ఏర్పడిన జడత్వం కారణంగా స్త్రీలకు ఆశించిన ప్రయోజనాలు అందటం లేదు. శాసనాలు చేయటం నాణేనికి ఒకవైపు కన్పడుతున్నా మరోవైపు ఆచరణలో వైఫల్యాలు గణనీయంగా కన్పిస్తున్నాయి. రాజ్యాంగం (14వ అధికరణ) లింగ వివక్షతని నిషేధిస్తున్నా అడుగడుగునా అది దర్శనమిస్తుంది. వైద్యరంగం ఎంతో ఆధునికతను, సాంకేతికతను సంతరించుకున్నా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఐదు లక్షల ప్రసూతి, ఇతర గర్భ సంబంధ సమస్యలతో మహిళలు మృతి చెందుతున్నారు. ఈ రేషియో యూరప్, ఆఫ్రికాల మధ్య 1:180గా ఉండటం ప్రపంచం ఎలా అసమతుల్యతతో ఉందో అర్థమవుతుంది. గత దశాబ్దకాలంలో మన దేశంలో మహిళలకు వ్యతిరేకంగా జరిగిన నేరాలు 22 లక్షల 40 వేలు అని గణాంకాలు చెబుతున్నాయి. 2022లో 4 లక్షల 4 వేల కేసులు నమోదైతే, 2023లో 4 లక్షల 45 వేల కేసులు నమోదయ్యాయి. ఈ 22 లక్షల కేసుల్లో 498(ఎ) వరకట్న వేధింపుల కేసులే 9 లక్షలున్నాయి. స్త్రీకి ఏ మాత్రం రక్షణలేని రాష్ట్రాలుగా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు ఉండగాబీ నాగాలాండ్, కేరళ, తమిళనాడులు సేఫ్‌జోన్‌లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాలు మధ్యస్థంగా 15, 16 స్థానాల్లో ఉన్నాయి. నగరాల విషయంలో ఢిల్లీ రక్షణ లేమిలో ప్రథమస్థానంలో నిలవగా, చెన్నై సేఫ్‌జోన్‌లో ఉంది. జాతీయ నేర సమాచార బ్యూరో తెలుపుతున్న ఈ వివరాలు చట్టాల వల్ల స్త్రీలకు రక్షణ జరగదనే వాస్తవాన్ని నిరూపిస్తున్నాయి. చట్టం అమలుపరిచే విధానం క్రియాశీలకమై, నిజాయితీ కూడి ఉండాలి. అలా ఆ వ్యవస్థ మారేంతగా స్త్రీ జనం జాగృతం కావాలి.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం హకీంపేట డిపో వద్ద జరిగిన పాలాభిషేకం కార్యక్రమాలలో నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా,బి సి వెల్ఫేర్ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నేరవేరస్తుందనడానికి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఫిట్ మెంటే ఉదాహరణ అన్నారు. ఆర్టీసీ కార్మికులకు 21 శాతం పి.ఆర్.సిని అమలు చేసి చూపించిందన్నారు. సంవత్సరానికి సుమారు 418 కోట్ల రూపాయల అదనపు భారం ఖజానా పై పడుతున్నా వెనుకంజ వేయని గొప్ప మనసున్న ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అని తెలిపారు. రాష్ట్రంలోని 53,071 మంది ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని చెప్పారు. ఒక్క ఆర్టీసీ కార్మికులు మాత్రమే కాదు రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ తక్షణ కర్తవ్యం అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను రాచి రంపాన పెట్టిందని విమర్శించారు. వారి ప్రావిడెంట్ ఫండ్ ను వాడుకుని, బాండ్స్ విషయంలో సైతం ఇబ్బందులు పెట్టిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని కొంతమంది కార్మికుల చావుకు కారణం అయిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే జీతభత్యాలు, అన్ని రకాల వసతులు సమకూర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమాలలో మండల పరిధిలోని బ్లాక్, వార్డు, మున్సిపల్, డివిజన్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### అలియబద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో...

# అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర

**- స్వామివారి దీవెనలతో గ్రామ సుభిక్షంగా ఉండాలి: కమటం కృష్ణారెడ్డి**



అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న సగ్గు శ్రీనివాస్ యాదవ్ తదితర యాదవ సంఘం సభ్యులు



**శామీర్ పేట(గరుడ వార్త) :** అలియాబాద్ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కొనసాగింది. శామీర్ పేట మండలంలోని ఆలియబద్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతరకు భక్తులు బోనాలు, అగ్నిగుండాలు, మరోపక్క శివశతులతో పూనకాలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామివారి దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## నూతన శామీర్ పేట్ సిఐ సానాధ్ శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపిన కమటం కృష్ణారెడ్డి



**శామీర్ పేట (గరుడ వార్త):** ఇటీవల ఉద్యోగ బదిలీలో భాగంగా శామీర్ పేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నూతన సిఐ సానాధ్ శ్రీనాథ్ నీ శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆలియబద్ గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజకీయ విరాళాలలో ఇక పారదర్శకత సాధ్యం: సీతారాం ఏచూరీ



న్యూఢిల్లీ: ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించడానికి తమకు ఇచ్చిన గడువును పొడిగించాలని కోరుతూ భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌డిఐ) దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని సిపిఎం స్వాగతించింది. ఎన్నికల నిధులలో పారదర్శకత తీసుకురావడఆనికి ఇది ప్రధాన అడుగని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సోమవారం నాడిక్కడ విలేకరులకు తెలిపారు. చట్టబద్ధమైన అవినీతిని అడ్డుకోవడానికి ఇది చాలా ముఖ్యమైన లడుగని ఆయన తెలిపారు. మార్చి 12(మంగళవారం) బిజినెస్ అవర్స్ ముగిసే లోగా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందచేయాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు సోమవారం ఇచ్చిన తీర్పు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ నిధుల సమీకరణ ముఖ్యంగా ఎన్నికల నిధుల సమీకరణలో పారదర్శకతను తీసుకురావడంలో ఈ తీర్పు పెద్ద ముందడుగు కాగలదని ఆయన చెప్పారు. భారతదేశ ప్రజాస్వామ్యానికి, ఎన్నికల ప్రక్రియకు ఈ తీర్పు దోహదపడగలదని ఆయన తెలిపారు. ఎన్నికలకు నిధులు అందచేయడం వెనుక క్విడ్ ప్రో కో(ఇచ్చి పుచ్చుకోవడం)అవకాశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు ఇదివరకు ఇచ్చిన తీర్పులో అనుమానం వ్యక్తం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల బాండ్ల వెనుక దాగి ఉన్న అసలు లావాదేవీలు ఇవేనని ఆయన వ్యాఖ్యానించారు. దీన్నే తాము రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయడమని పిలుస్తామని సీతారాం చెప్పారు. ఇప్పుడు దానికి ముగింపు పలకడంతో పారదర్శకత మెరుగుపడుతుందని ఆశించవచ్చని ఆయన చెప్పారు. గడువు పెంచాలని కోరిన ఎస్‌బిఐపి కోర్టు ధిక్కరణ చర్యలు కోరుతూ సిపిఎం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు తీసుకోకపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా గడువును ఎస్‌బిఐ పాటించని పక్షంలో తమ కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పు ప్రతిపక్ష ఇండియా కూటమిపై మంచి ప్రభావం చూపగలదని ఆయన స్పష్టం చేశారు. తమకు ఇష్టులైన కార్పొరేట్లకు లాభం చేకూరుస్తూ ప్రతిపక్షాలను దెబ్బతీయడానికి బేరసారాలకు పాల్పడుతూ, ప్రజల ప్రజాస్వామిక తీర్పును కాలరాయడానికి ఎన్నికల బాండ్ల ద్వారా చట్టబద్ధంగా సంపాదించిన డబ్బును వారు(బిజెపి) ఖర్చు చేస్తున్నారని, ఇక ఆ అక్రమ లావాదేవీలకు అడ్డుకట్టపడిందని సీతారాం వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిపోయిన పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నాయని, ఇదంతా అటువంటి నిధుల సమీపకఊతోనేనని ఆయన ఆరోపించారు.

### పిల్లలకు పాఠాలు చెప్పిన

# రోబో టీచర్!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లాస్ రూమ్ లోకి దూసుకు వచ్చేసింది. దేశంలోనే తొలి కృత్రిమ మేథ రోబో టీచర్ కేరళ పాఠశాలలో పాఠాలు చెప్పడం ప్రారంభించింది. తిరువనంతపురంలోని ఓ స్కూల్లో రోబో టీచర్ ఐరిన్ రంగప్రవేశంతో విద్యార్థులు ఆనందంతో పులకించిపోయారు. తొలి ఏఐ టీచర్ కదలివచ్చి .. తమకు షేక్ హ్యాండ్ ఇస్తూ.. పలకరించేటప్పటికి విద్యార్థులు థ్రిల్లయిపోయారు. జనరేటివ్ ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా మేకర్స్ ల్యాబ్ ఈ రోబో టీచర్ ను రూపొందించింది. కేరళలోని కేటీసీటీ హయ్యర్ సెకెండరీ స్కూల్లో రోబో టీచర్ ఆవిష్కరణ జరిగింది. తరగతి గదిలో రోబో విద్యార్థులతో ఇంటరాక్ట్ అయింది. ఏఐ టీచర్ ఐరిస్ ను వీఎస్ఎస్సీ స్పేస్ ఫిజిక్స్ లేబొరెటరీ డైరెక్టర్ డాక్టర్ కె రాజీవ్ ఆవిష్కరించారు. రోబో ఐరిస్ టీచర్ ద్వారా వ్యక్తిగత విద్యాబోధనకు అవకాశం ఉంటుంది. ప్రతి విద్యార్థి అవసరాలు, ప్రాధాన్యాతలకు అనుగుణంగా మునుపెన్నడూ లేని విధంగా ప్రతిభావంతంగా పాఠాలు చెబుతుందంటున్నారు రూపకల్పన చేసిన మేధావులు.

## ఆ నలుగురికి టికెట్ డౌటే..!

కాంగ్రెస్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ సునీల్ కనుగోలు టీం నిర్వ హించిన ఫ్లాష్ సర్వే నివేదిక సోమవారం ఏఐసిసికి అందచేసినట్టుగా తెలిసింది. సోమవారం సాయంత్రం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ జరిగిన నేపథ్యంలో ఈ సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని 13 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో పలువురు ఆశావహులు ఇప్పటికే ఢిల్లీ చేరుకోగా టికెట్ల కోసం అధిష్టానం వద్ద లాబీయింగ్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. 11 స్థానాలకు అభ్యర్థులను మొదటి జాబితాలోనే ప్రకటించాలని భావించిన కాంగ్రెస్ అధినాయకత్వం చివరి క్షణంలో వాటిని నాలుగింటికే పరిమితం చేసింది. మిగతా ఏడు నియోజకవర్గాలను పెండింగ్‌లో పెట్టింది.

# మహిళల చేతికి డ్రోన్లు..

## స్వావలంబన దిశగా మహిళలు



అతివలు అంతరిక్షంలోకి వెల్తున్నారు... విమానాలను అవలీలగా నడుపుతున్నారు. రాకెట్ ప్రయోగాల్లో తమదైన శైలిలో దూసుకుపోతున్నారు. అయినప్పటికీ స్వావలంబన సాధ్యం కాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికారిత, స్వావలంబన సాధ్యమవుతుందంటున్నారు ఫెమినిస్టులు.. ఇప్పుడు ఆ దిశగా కేంద్రం అడుగులు వేస్తుంది. మహిళల చేతికి డ్రోన్లు అందించింది. వ్యవసాయ రంగంలో ఉన్న మహిళా కూలీలు ఇక డ్రోన్లు తిప్పుతూ ఆదాయన్ని పొందవచ్చు. వ్యవసాయ రంగంలో అధునాతన యంత్ర పరికరాల వినియోగాన్ని పెంచాలని ప్రభుత్వాలు ఎప్పటి నుండో చెబుతున్నాయి. కూలీల సంఖ్య తగ్గిపోయిన నేపథ్యంలో సాగులో అధునాతన యంత్ర పరికరాలు ఉపయోగించి కూలీల కొరతను ఎదుర్కొవడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు కూడా చెబుతున్నారు. ఇందులో భాగంగానే ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పంట సాగులో వినియోగించే డ్రోన్లను తయారు చేసింది. అయితే ఒక్కో డ్రోన్ ధర ఎనిమిది లక్షల రూపాయలుంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్లు కొనుగోలు చేయడానికి ముందుకు రావడంలేదు. ఈక్రమంలోనే కేంద్రం నమో దీదీ డ్రోన్స్ పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఈ పథకం కింద డ్రోన్ల ధరపై ఎనభై శాతం సబ్సిడి ఇస్తుంది. మరికొంత మొత్తాన్ని కోరమండల కంపెనీ లబ్దిదారులకు చేకూరుస్తుంది. వీటిని స్వయం సహాయక గ్రూపుల్లో మహిళలు అందిస్తారు. వీటిని ఉపయోగించేందుకు అవసరమైన శిక్షణ కూడా కోరమండల్ కంపెనీ ఇస్తుంది. వర్చువల్ గా ప్రధాని మోడీ ఈ పథకాన్ని ఈ రోజు ప్రారంభించారు. 108 మహిళలకు డ్రోన్లు అందించారు. గుంటూరు జిల్లా పత్రిపాడు మండలం అబ్బినేనిగుంట పొలంలో మహిళలు ఈ డ్రోన్లు అందుకున్నారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే డ్రోన్ల ద్వారా ఏడాదికి లక్ష రూపాయల వరకూ ఆదాయం వస్తుందని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి చెప్పారు. తమ పొలంలో ఉపయోగించుకోవడమే కాకుండా ఇతరుల పొలాల్లోనూ పురుగు మందులు పిచికారీ చేయడానికి వీటిని వినయోగించవచ్చని ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి జయలక్ష్మీదేవి చెప్పారు. తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాల్లో పురుగ మందు పిచికారీ చేయవచ్చన్నారు. తద్వార పంటలను సకాలంలో కాపాడుకోవచ్చన్నారు. ఇప్పటివరకూ కూలీలు మాత్రమే పురుగు మందులు పిచికారీ చేస్తున్నారన్నారు. పంటల సాగులో అధిక దిగుబడులు సాధించడంతో పాటు మహిళలు అధిక ఆదాయం పొందేందుకు డ్రోన్లు ఉపయోగపడతాయంటున్నారు.

# దక్షిణాదిని బీజేపీ గెలుచుకోగలదా...?





లక్షద్వీప్ సముద్ర తీరంలో విహారాలు, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో గుడులు, గోపురాల సందర్శన, ఆలయ సేవలు...! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత రెండు నెలల్లో దక్షిణ భారతీయ రాష్ట్రాలలో నాలుగుసార్లు విస్తృత పర్యటనలు జరపడం కేవలం యాదృచ్ఛికమేనా? ఉత్తర, పశ్చిమ భారత రాష్ట్రాలలో ఎన్నికల విజయాలలో బీజేపీ ఒక గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో, దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి కేంద్రీకరించి, సార్వత్రక ఎన్నికలలో సాధించే స్థానాల సంఖ్యా బలాన్ని మరింతగా పెంపొం దించుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారు. ఉత్తర%--%దక్షిణ భారత రాష్ట్రాల మధ్య ఆందోళనకరంగా పెరుగుతున్న రాజకీయ అంతరాలను 2024 సార్వత్రక సమరం అంతమొందిస్తుందా? 2019 సార్వత్రక ఎన్నికలకు ముందు 'యాక్సిస్ మై ఇండియా' నిర్వహించిన ఒపీనియన్ పోల్‌లో తదుపరి ప్రధానమంత్రి ఎవరు కావాలని కోరుకుంటున్నారన్న ప్రశ్నకు ప్రతిస్పందనగా ఒక్క దక్షిణాది మినహా దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలోనూ అత్యధికులు రాహుల్ గాంధీ కంటే నరేంద్ర మోదీనే ఇష్టపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలలో 40 శాతం మంది రాహుల్ గాంధీ వైపు మొగ్గు చూపగా అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేవలం 37 శాతం మంది మాత్రమే మద్దతునిచ్చారు. కర్ణాటకలో మటుకు మోదీకే ఎక్కువ మద్దతు లభించింది. ఆ రాష్ట్రంలోని 28 లోక్‌సభ స్థానాలలో 25ను బీజేపీ కైవసం చేసుకున్నది. తెలంగాణలో బీజేపీ ఆశ్చర్యకరంగా నాలుగు స్థానాలను గెలుచుకున్నది. వింధ్య పర్వత శ్రేణులకు దిగువున ఉన్న మరే రాష్ట్రంలోనూ బీజేపీ ఒక్కటంటే ఒక్క సీటునూ గెలుచుకోలేకపోయింది. కాలాన్ని లంఘించి 2024కి వద్దాం. త్వరలో మళ్లీ సార్వత్రక ఎన్నికలు జరగనున్నాయి. ప్రతి దక్షిణాది రాష్ట్రంలోనూ ఒక ప్రత్యేక వ్యూహాన్ని బీజేపీ అనుసరిస్తోంది. కర్ణాటకలో దేవెగౌడ నాయకత్వంలోని జనతాదళ్ (సెక్యులర్ )పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకున్నది. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలలో అదే పార్టీని 'తండ్రీ – తనయుడి' కుటుంబ నిర్వహణ సంస్థగా బీజేపీ పదే పదే పరిహసించింది. మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప, ఆయన కుమారులకు పార్టీలో మళ్లీ కీలక పదవులు కట్టబెట్టడం ద్వారా గతంలో వలే లింగాయత్ సామాజిక వర్గానికి మళ్లీ అధిక ప్రాధాన్యమిచ్చేందుకు బీజేపీ పూనుకున్నదని స్పష్టమయింది. యడ్యూరప్ప ఇప్పుడు అష్టపదులకు పైబడిన వయసున్న వృద్ధ నాయకుడు. అయినప్పటికీ మార్గదర్శక్ మండల్ పదవీ విరమణ నియమాలను ఆయనకు వర్తింపచేసేందుకు బీజేపీ కేంద్ర నాయకత్వం సంసిద్ధంగా లేదు. ఎందుకంటే కర్ణాటకలో బీజేపీకి ప్రజల మద్దతు పొందగల ఏకైక నాయకుడు యడ్యూరప్ప మాత్రమే. కేరళ విషయానికి వస్తే గత సార్వత్రక ఎన్నికలలో ఆ రాష్ట్రంలో బీజేపీ ఒక్క సీటును కూడ గెలుచుకోలేకపోయింది. అయితే 12.9 శాతం ఓట్లను మాత్రం మూట గట్టుకున్నది. ఈ సారి కేరళలో తమ పార్టీ పదికి పైగా సీట్లను గెలుచుకోగలదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢంకా బజాయించి చెబుతున్నారు. దీన్ని ఒక బడాయి మాటగా కొట్టివేసినప్పటికీ వామపక్షాలు%--%కాంగ్రెస్ ప్రాబల్య ద్విధ్రువ రాజకీయ రంగంతో ఒక ప్రభావశీల ప్రతిపక్షంగా రూపొందడం ద్వారా ఓట్ల శాతాన్ని గణనీయంగా పెంపొందించుకునేందుకు బీజేపీ స్పష్టంగా ప్రయత్నిస్తోంది. ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో వామపక్షాలు, కాంగ్రెస్ భాగస్వాములుగా ఉన్నాయి. మరి, అధికారం కోసం తిరువనంతపురంలో తీవ్రంగా పోటీ పడుతూ, కేంద్రంలో జట్టు కట్టడంలో అసంబద్ధంగా లేదా అని బీజేపీ ప్రశ్నిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఇప్పటికీ సరైన ఉనికి లేని పార్టీగా మాత్రమే ఉన్నది. దేశంలో ప్రాంతీయ స్థాయిలో రెండు పార్టీల మధ్య నిజమైన పోరు జరుగుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబునాయుడులలో ఎవరు గెలిచినా గెలిచినవారి పక్షంతో బీజేపీ పొత్తు పెట్టుకుంటుంది. తెలంగాణలో బీజేపీ ఎదుర్కొంటున్న చిక్కులు మరింత తీవ్రమైనవి. గత సార్వత్రక ఎన్నికలలో ఆ రాష్ట్రంలో బీజేపీ నాలుగు సీట్లను గెలుచుకున్నది. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీజేపీ మూడో స్థానంలో ఉన్నది. అయితే లోక్‌సభ ఎన్నికలు ఆ పార్టీకి కొత్త అవకాశాలు కల్పించనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం నుంచి భారత రాష్ట్ర సమితి ఇప్పటికీ కోలుకోకపోవడంతో బీజేపీ విజయాకాశాలు మెరుగుయ్యాయని చెప్పవచ్చు. ఇక మిగిలింది తమిళనాడు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావడమనేది బీజేపీకి పలు విధాల ముఖ్యం. ఎందుకంటే ఒక విశిష్ట రాజకీయ సంస్కృతి ఉన్న రాష్ట్రం తమిళనాడు. ఆ విలక్షణ రాజకీయ సంస్కృతి బీజేపీ ప్రపంచ దృక్పథానికి సైద్ధాంతిక సవాళ్లను విసురుతోంది. ఉదాహరణకు ఇటీవల 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని' ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు, రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలనే తీసుకోండి. తమ ఓటు బ్యాంకును మరింతగా పటిష్ఠం చేసుకోవడంతో పాటు బీజేపీ హిందూత్వకు తమ బ్రాహ్మణేతర ద్రావిడియన్ గుర్తింపును దీటుగా నిలబెట్టడమే ఉదయనిధి లక్ష్యం. ద్రావిడ రాజకీయ సంస్కృతి ప్రకారం బీజేపీ రాజకీయాలు అగ్రవర్ణ బ్రాహ్మణ హిందూ ధర్మానికి ప్రాతినిధ్యం వహించేవి. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో సామాజిక న్యాయం అసాధ్యమని, ఆ భావనకు బీజేపీ రాజకీయాలలో తావులేదని డీఎంకే విశ్వసిస్తోంది. హిందూత్వ వ్యతిరేక, బ్రాహ్మణ వాద విరుద్ధ ద్రావిడ ఉద్యమ సైద్ధాంతిక దృక్పథం కాల పరీక్షకు నిలిచి గెలిచింది. అయితే క్రమంగా కొత్త తరాలు కొత్త ఆలోచనలు చేస్తున్నాయి. రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. రాజకీయాలలోకి ప్రవేశించిన 39 ఏళ్ల ఐపీఎస్ అధికారి కె.అన్నామలై ఈ కొత్త మార్పులకు ఒక నిదర్శనం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడుగా 'కుటుంబ పాలన, అవినీతికి వ్యతిరేకంగా' ఆయన పోరాడుతున్నారు. ఆయన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 100 రోజుల యాత్ర రాష్ట్ర రాజకీయాలో మౌలిక మార్పులను తీసుకురాలేదుగానీ రాష్ట్రంలో బీజేపీ మనుగడను సుస్థిరం చేసింది. ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడిఎంకె జయలలిత మరణానంతరం అంతర్గత కుమ్ములాటలతో కూలిపోయిన తరుణంలో అన్నామలై బీజేపీకి ఎనలేని ప్రాధాన్యాన్ని సాధించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో సీట్లు పెద్దగా రానప్పటికీ 20 శాతానికి పైగా ఓట్లను బీజేపీ గెలుచుకోగలదని ఇటీవల ఒక సర్వేలో వెలువడడం గమనార్హం. దక్షిణాది రాష్ట్రాలలో అధికారాన్ని స్వాయత్తం చేసుకోవడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు కాంగ్రెస్ వలే అఖిల భారత రాజకీయ పక్షంగా ఆవిర్భవించాలని ఆ పార్టీ ఎంత ప్రగాఢంగా ఆకాంక్షిస్తుందో స్పష్టం చేస్తున్నాయి. సంఘ్ పరివార్ రాజకీయంగా, సైద్ధాంతికంగా ఒక సహనశీల దృక్పథాన్ని అలవరచుకునేందుకు కూడా ఇది దోహదం చేస్తుంది. 'ఒకే జాతి, ఒకే నాయకుడు, ఒకే మతం' అన్న విశ్వాసం నుంచి సంఘ్ పరివార్ దూరం జరగడానికి ఇది తప్పక దోహదం చేస్తుంది.

# టీటీడీ పాలక మండలి సమావేశం.. ఛైర్మన్ భూమన కీలక నిర్ణయాలు



తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఇందులో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల దేశంలోనే కాక యావత్ ప్రపంచంలోనే పేరుగాంచిన పుణ్యక్షేత్రం. కలియుగ వైకుంఠంగా పిలువబడే వరాహ క్షేత్రంలో వేంకటేశ్వరుడిని నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకునేందుకు వస్తూ ఉంటారు. వారి సౌకర్యాల నిమిత్తం టీటీడీ పాలకమండలి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే ఉద్యోగుల విషయంలో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకున్నారు. టీటీడీ పాలకమండలి సమావేశం తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర అతిథి గృహంలోని అన్నమయ్య భవన్ లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవో ధర్మారెడ్డితో పాటు బోర్టు సభ్యులు పాల్గొన్నారు. పాలకమండలి సమావేశం తరువాత టీటీడీ ఛైర్మన్ భూమన మీడియా సమావేశం నిర్వహించారు. 2014 ఏడాదిని కట్ ఆఫ్ ఇయర్ గా పరిగణలోకి తీసుకునేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. దశాబ్ధాలుగా పెండింగ్లో ఉన్న ఈ నిర్ణయంతో వేలాది మంది టీటీడీ ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నట్లు వెల్లడించారు. అలాగే తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిని మరింత సుందరంగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుదూరప్రాంతాల నుంచి వచ్చే పేషెంట్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు 479 మంది నర్సు ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. దీనిపై పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. టీటీడీ పరిధిలోని పాఠశాల, కళాశాలల్లో ఎలాంటి సిఫార్సు లేకుండా హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన నూతన భవనాల నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిపించాలని ఆదేశించారు. యాత్రికుల వసతి దృష్ట్యా వసతి సముదాయాల్లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తిరుమల చుట్టూ రూ. 1.50 కోట్లతో ఔటర్ ఫెన్సింగ్ రూపొందించాలని దీనికి సంబంధించిన పనులు వెంటనే జరిగేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. వీటితో పాటు దేవస్థాన ఉద్యోగుల వసతి సముదాయాల అభివృద్ధి కోసం రూ. 14 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

# 'సుందిళ్ల' భద్రమేనా....?



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని సుందిళ్ల వద్ద గోదావరిపై నిర్మించిన పార్వతి బ్యారేజీని శుక్రవారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ(ఎన్డీఎస్ఏ) బృందం సందర్శించనున్నది. గతేడాది అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీలోని ఏడోబ్లాకులో పిల్లర్ నంబర్ 19, 20, 21 కుంగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అన్నారం బ్యారేజీకి బుంగ పడిని విషయం తెలిసిందే. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై రాజకీయంగా పెద్దఎత్తున దుమారం నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 13న రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మతులకు గల అవకాశాలను అధ్యయనం చేసి సిఫారసులు చేయాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కోరింది. ఈమేరకు నిపుణుల కమిటీ గురువారం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. రాత్రి రామగుండంలో బస చేసిన బృందం శుక్రవారం సుందిళ్ల బ్యారేజీకి చేరుకోనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా గోదావరి నదిపై గత ప్రభుత్వం సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ వద్ద మూడు బ్యారేజీలను నిర్మించి మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మీదుగా పంప్‌హౌస్‌ల ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎత్తిపోసే విధంగా నిర్మాణాలను చేపట్టారు. బ్యారేజీలు, పంప్‌హౌస్‌ల నిర్మాణాలను శరవేగంగా చేపట్టి 2020లోనే అందుబాటులోకి తెచ్చింది. గడిచిన నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు నుంచి ఎల్లంపల్లిలో 163 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. జిల్లా పరిధిలో సుందిళ్ల వద్ద నిర్మించిన పార్వతి బ్యారేజీని 8.83 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. ప్రస్తుతం 1.73 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. మేడిగడ్డ బ్యారేజీ మూడు పిల్లర్లు కుంగడం, అన్నారం బ్యారేజీకి బుంగలుపడిన నేపథ్యంలో నీటిని దిగువకు పంపించారు. అయితే సుందిళ్ల బ్యారేజీ పరిస్థితి ఏమిటని పరిశీలన చేయనున్నారు.

# కమ్ముకుంటున్న కరువు ఛాయలు..!




**నల్లగొండ :** ఉమ్మడి జిల్లాపై కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయి. యాసంగిలో తక్కువ విస్తీర్ణంలో సాగైన పంట లు సైతం చేతికందే పరిస్థితి కనబడటం లేదు. పండ్ల తోటలకూ నీటి ఎద్దడి ఏర్పడింది. సాగుచేసిన పైర్లను దక్కించుకునేందుకు, పండ్ల తోటలను బతికించుకునేందుకు రైతులు బోరుబావులు తవ్విస్తున్నారు. లక్షల రూపాయల వ్యయంతో 500అడుగుల లోతువరకు బోర్లు వేస్తున్నా, చుక్కనీరు పడకపోవడంతో అన్నదాతల్లో నైరాశ్యం నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ఆయకట్టు, నాన్‌ఆయకట్టు అనే వ్యత్యాసం లేకుండా, యాసంగి పంటలు, ఉద్యానపంటలనే భేదం లేకుండా అన్ని ప్రాంతాల్లో, అన్ని పంటలూ చేతికందని దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి ఎగువన ఉన్న కర్ణాటక రాష్ట్రంతో మాట్లాడి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కనీ సం ఆరు టీఎంసీల నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా ఆయకట్టుకు, ఏఎమ్మార్పీ, వరద కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు నింపితే భూగర్భజల మట్టం పెరిగి నష్ట తీవ్రతను కొంతవరకైనా నివారించే అవకాశం ఉందని రైతు సంఘాల నాయకులు, రైతులు పేర్కొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీ ఆయకట్టు ప్రాంతంతో పాటు మెట్ట ప్రాంతాల్లో బోరుబావుల కింద యాసంగిలో సాధారణ సాగు 5.95 లక్షల ఎకరాలు కాగా, ఈ ఏడాది యాసంగిలో కేవలం 2.35లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అందులో వరి సుమారు 1లక్ష ఎకరాల్లో, వేరుశనగ 50వేల ఎకరాల్లో సాగైంది. మిగతా పంటలను రైతులు సాగుచేశారు. ప్రాజెక్టుల కింద క్రాప్ హాలిడే ప్రకటించినా, రైతులు బోర్ల ఆధారంగా, ఏదోరకంగా తడులకు నీరందుతుందనే విశ్వాసంతో వరిసాగు చేశారు. పంటలు కంకి దశలో ఉన్న ప్రస్తుత సమయంలో కాల్వలకు నీరురాకపోవడం, బోరుబావుల్లో నీరు అడుగంటడంతో యాసంగిలో సాగుచేసిన వరి ఎండుతోంది. ఇప్పటికే ఎకరాకు కనీసంగా రూ.20వేల వరకు పెట్టుబడులు పెట్టిన రైతులు పంట ఎండిపోతే ఆ మొత్తాన్ని నష్టపోవాల్సి వస్తుందనే ఆందోళనలో ఉన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బోర్ల కింద నాలుగు ఎకరాలు సాగుచేస్తే ఎకరం, ఎకరంన్నరకే నీరందుతుండడంతో ఆ మేరకే తడులు ఇస్తూ మిగిలిన పైరులో పశువులను మేపుతున్నారు. నీటి తడులివ్వలేని పరిస్థితి ఇలాగే కొనసాగితే జిల్లా వ్యాప్తంగా సాగైన పంటల్లో 70శాతం నష్టపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పైరుతో పాటు జిల్లా వ్యాప్తంగా మెట్ట ప్రాంతాల్లో సాగైన 60వేల ఎకరాల బత్తాయి, మరో 12వేల ఎకరాల నిమ్మ తోటలకూ నీటిఎద్దడి నెలకొంది. పండ్ల తోటలు ఇప్పటికే వాడిపోవడం మొదలవడంతో ఈసారి దిగుబడి కోల్పోవాల్సి వస్తుందనే ఆందోళన రైతుల్లో ఉంది. మెట్ట ప్రాంతాలైన నల్లగొండ, దేవరకొండ డివిజన్లలో భూగర్భజలాలు అడుగంటడంతో పండ్ల తోటలకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. మరోవైపు సాగర్ ఆయకట్టుకూ నీటివిడుదల లేకపోవడంతో పంటను దక్కించుకునేందుకు రైతులు బోర్లపై ఆ?ధారపడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో భూగర్భజలాలు అడుగంటడంతో, రైతులు కొత్త బోర్లు వేస్తున్నారు.

# చట్టబద్ధమైన 'మద్దతు'తోనే రైతుకు మనుగడ



**న్యూఢిల్లీ :** దేశంలో అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ఇవ్వాలని, దీనికి చట్టబద్ధత కల్పించాలని, అప్పుడే రైతుకు మనుగడకు భరోసా కలుగుతుందని ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె డాక్టర్ మధుర స్వామినాథన్ తెలిపారు. బెంగుళూరులోని భారత గణాంక సంస్థకు చెందిన ఆర్థిక విశ్లేషణ (ఎకనామిక్ అనాలిసిస్) విభాగంలో ఆమె ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అనుబంధ మహారాష్ట్ర పత్తి, సోయాబీన్ రైతుల సంఘం రాష్ట్ర సదస్సులో శుక్రవారం ఆమె ప్రసంగించారు. ఎఐకెఎస్ మహారాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీడ్ జిల్లాలోని మజల్‌గావ్‌లో ఈ సదస్సు జరిగింది. ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ దేశ్‌ముఖ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వెయ్యి మంది పైగా ప్రతినిధులు హాజరయ్యారు. మధుర స్వామినాథన్ ప్రారంభోపన్యాసం చేయగా ముగింపు ప్రసంగాన్ని కిసాన్‌సభ జాతీయ అధ్యక్షులు అశోక్ థావలే చేశారు. మధుర స్వామినాథన్ మాట్లాడుతూ విదర్భ, మరత్వాడా ప్రాంతాలలో అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతులు బలవన్మరణం చేసుకోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## 39 మందితో కాంగ్రెస్ తొలి జాబితా



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ శుక్రవారం తొలి జాబితాను విడుదల చేసింది. 39 మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాను పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్‌తో కలిసి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ విడుదల చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోమారు వాయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. రాజ్‌నంద్‌గావ్ నుంచి ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భుపేశ్ బఘెల్, అలప్పుజ నుంచి కెసి వేణుగోపాల్, తిరువనంతపురం నుంచి శశిధరూర్ పోటీ చేయనున్నారు. ఈ సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ తొలి జాబితాలో ఉన్న 39 మందిలో 15 మంది జనరల్.. 24 మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనార్టీ అభ్యర్థులని అన్నారు. 12 మంది అభ్యర్థులు 50 ఏళ్ల లోపువారని చెప్పారు.
ఎనిమిది మంది అభ్యర్థులు 50 నుంచి 60 ఏళ్ల మధ్యవారని తెలిపారు. మిగిలిన 19 మంది 61 ఏళ్లు పైబడినవారని చెప్పారు. తమ లక్ష్యం ఎక్కువ సీట్లను గెలుచుకుని బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమేనన్నారు.

## డిఎంకెతో కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు



**చెన్నై :** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిఎంకెతో సీట్ల సర్దుబాటు విషయంపై శనివారం చర్చలు జరపనుంది. తమిళనాడు, పుదురుచ్చేరిలో 10 సీట్లకు పోటీ చేసే విషయంపై తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టిఎన్‌సిసి) డిఎంకెతో ఒప్పందం కుదుర్చునే అవకాశం ఉంది. తమిళనాడులో 9 సీట్లు, పుదుచ్చేరిలో ఒకసీటుకు సంబంధించిన విషయంపై కాంగ్రెస్ డిఎంకె కూటమితో చర్చలు జరపనుంది. ఈరోజు సాయంత్రం నాలుగు గంటల సయంలో ఇరు పార్టీల నేతలు సీట్ల సర్దుబాటుపై చర్చించి, ఒక ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే కాంగ్రెస్ ఏయే నియోజకవర్గాల్లో పోటీ చేయాలనే దానిపై ఇంకా ఖరారు కాలేదు. డిఎంకె కూటమితో సీట్ల సర్దుబాటుపై తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై మీడియాతో మాట్లాడుతూ.. 'మా కూటమి అభ్యర్థుల కోసం రాహుల్ గాంధీ, సోనియాగాంధీలు కూడా ప్రచారం చేస్తారు.' అని ఆయన అన్నారు. ఇక ఈ సందర్భంగా చేయి గుర్తుపై మక్కల్ నీతి మయ్యమ్ పార్టీ అధ్యక్షుడు కమల్ పోటీ చేయనున్నారా అని మీడియా సెల్వపెరుంతగైని ప్రశ్నించగా.. అటువంటిదేమీ లేదని ఆ ప్రశ్నను ఆయన తోసిపుచ్చారు. రెండు వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎంలకు రెండు, రెండు సీట్లు చొప్పున మొత్తం నాలుగు సీట్లను డిఎంకె కేటాయించింది. ఇక ఎండిఎంకెకు ఒకసీటు, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్), కెంఎడికెకు ఒక సీటు చొప్పున కేటాయించింది.

## ప్రపంచ ప్రజాస్వామ్యానికి ట్రంప్ పెను ప్రమాదం



**వాషింగ్టన్ :** దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి డొనాల్డ్ ట్రంప్‌తో పెను ప్రమాదం పొంచి ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ముందు మోకరిల్లి.. పగ, ప్రతీకారాలకు మాజీ అధ్యక్షుడు మద్దతిస్తున్నారని ఆరోపించారు. అమెరికా కాంగ్రెస్ ఉభయసభలను ఉద్దేశించి గురువారం బైడెన్ చేసిన తన చివరి 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. 'సూపర్ ట్యూస్‌డే' ప్రైమరీ ఎన్నికల తర్వాత రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్, డెమోక్రాటిక్ పార్టీ నుంచి బైడెన్ అమెరికా అధ్యక్ష పీఠం కోసం మరోసారి తలపడటం దాదాపు ఖాయమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బైడెన్ తన ప్రసంగంలో ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. 2020 జనవరి 6న క్యాపిటల్ భవనంపై దాడిని ప్రస్తావించారు. ఆ రోజు ప్రజాస్వామ్యానికి తీవ్ర హాని కలిగించే ప్రయత్నం చేసిన వారితో ఇంకా అమెరికాకు ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. "ఆ రోజున శాంతియుత అధికార బదిలీని, ఎన్నికల ఫలితాన్ని దొంగలించే ప్రయత్నం చేశారు. అమెరికా బలంగా నిలవడంతో విఫలమయ్యారు. అయితే వారి ముప్పు ఇంకా ఉంది" అని బైడెన్ తెలిపారు. ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించేందుకు సహకరించాలని కాంగ్రెస్‌ను కోరారు. "అమెరికా సైనికులను ఉక్రెయిన్ అడగడం లేదు. ఆయుధాలను మాత్రమే కోరుతోంది. పుతిన్‌ను నిలువరించాలంటే ఇది తప్పనిసరి. ప్రపంచంలో అమెరికా నాయకత్వం వద్దనుకుంటున్న వారు ఆ సాయాన్ని అడ్డుకుంటున్నారు" అని అన్నారు. హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తున్నామని బైడెన్ చెప్పారు.

## ప్రపంచంలోనే అతి పొడవైన టన్నెల్‌ను ప్రారంభించిన మోడీ




ఇటానగర్ : అరుణాచల్ ప్రదేశ్ ఇటానగర్‌లోని ప్రపంచంలో అతి పొడవైన రెండు లైన్ల టన్నెల్‌ను ప్రధాని మోడీ శనివారం ప్రారంభించారు. 'విక్షిత్ భారత్ విక్షిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో భాగంగా ద్విలైన్ సెలా టన్నెల్‌ను మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సెలా టన్నెల్ అరుణాచల్‌ప్రదేశ్‌లోని సెలాపాస్ మీదుగా తవాంగ్‌కి కనెక్ట్ అవుతుంది. దీన్ని రూ. 825 కోట్లతో నిర్మించారు. ఇది ఇంజనీరింగ్ అద్భుతమనే చెప్పుకోవాలి. ఈ ప్రాజెక్టుకు 2019లో ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. 'సరిహద్దు ప్రాంతాలను అభివృద్ధి చెందకుండా చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. ఈ టన్నెల్‌ను కాంగ్రెస్ అభివృద్ధి చేయలేదు. కేవలం అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు లోక్‌సభ స్థానాలు మాత్రమే ఉన్నాయని భావించి అభివృద్ధి చేయలేదు.' అని ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఇక ఈరోజు మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్‌లలో దాదాపు 55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు.

## కెనడాలో నిజ్జర్ హత్య దృశ్యాలు వెలుగులోకి..!



ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటన భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన విభేదాలకు దారితీసిన విషయం తెలిసిందే. దీనిపై ట్రూడో సర్కారు దర్యాప్తు చేపట్టింది. కాగా.. ఈ ఘటన జరిగిన 9 నెలల తర్వాత హత్యకు సంబంధించిన దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. అందులో దుండగులు నిజ్జర్ వాహనాన్ని అడ్డగించి తూటాల వర్షం కురిపించినట్లుగా ఉంది. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్‌గా మారినట్లు కెనడాకు చెందిన సీబీసీ న్యూస్ వెల్లడించింది. 2023 జులై 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా వెలుపల నిజ్జర్ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఆరుగురు వ్యక్తులు రెండు వాహనాల్లో వచ్చి చంపినట్లు తాజా వీడియోలో ఉంది. నిజ్జర్ తన గ్రేకలర్ పికప్ ట్రక్‌లో గురుద్వారా నుంచి బయటకు వెళ్తుండగా.. ఓ సెడాన్ వేగంగా వచ్చి అడ్డగించింది. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు ఆయుధాలతో పాయింట్ బ్లాంక్ రేంజి నుంచి తూటాల వర్షం కురిపించారు. అనంతరం మరో కారులో అక్కడి నుంచి పారిపోయినట్లుగా ఆ దృశ్యాల్లో కన్పించింది. ఈ ఘటనపై రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానితులను గుర్తించలేదు. ఎవర్నీ అరెస్టు చేయలేదు. గతంలో ఈ ఫుటేజీ గురించి అమెరికా మీడియా కూడా కథనాలు ప్రచురించింది. నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. ట్రూడో ఆరోపణలను భారత్ ఖండించింది. ఆధారాల్లేకుండా నిందలు వేయడం తగదని గట్టిగా హెచ్చరించింది. హత్యకు సంబంధించి ఆధారాలు సమర్పిస్తే.. పరిశీలించి దర్యాప్తునకు సహకరించే అంశంపై నిర్ణయం తీసుకుంటామని భారత్ స్పష్టంగా చెప్పింది.

## స్వదేశీ 'గగనయాన్'కు సాహస భారత అంతరిక్ష వీరులు

గత ఏడాది విజయవంతంగా ప్రయోగించిన 'చంద్రయాన్-3' ప్రయోగం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఇస్రో చేపట్టిన మానవ సహిత భారత స్వదేశీ 'గగన్‌యాన్ మిషన్'ను రానున్న మాసాల్లో ప్రయోగించనున్నారనే శుభవార్త మనల్ని గర్వపడేలా చేస్తున్నది. ఇటీవల ఇస్రో చైర్మన్ సోమనాథ్ 2024 ఏడాదిని 'ఇయర్ ఫర్ గగన్‌యాన్'గా నామకరణం చేయడం మనకు గుర్తుంది. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను మూటగట్టుకొని భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వదేశీ అంతరిక్ష యాత్రకు సిద్ధం అవుతున్న నలుగురు భారతీయ వైమానిక దళానికి చెందిన వీర వ్యోమగాములు రోదసి యాత్రలో సఫలం కావాలని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయడం ప్రతి భారతీయుడి కనీస తక్షణ కర్తవ్యం అవుతుంది. భారత్ అంతరిక్ష సంస్థ చేపట్టిన తొలి మానవసహిత 'గగన్‌యాన్' రోదసి యాత్రకు ఎంపికైన బృందాన్ని సగర్వంగా దేశ ప్రజలకు పరిచయం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారిని ప్రశంసిస్తూ, 'ఆస్ట్రనాట్ వింగ్స్'ను అలంకరింపజేసి మాట్లాడుతూ 'అమృత తరానికి' వీరు నాలుగు శక్తులుగా రూపాంతరం చెంది భరతమాత సగర్వ ప్రతినిధులుగా నిలుస్తున్నారని ప్రకటించడం సముచితంగా ఉన్నది. వ్యోమగాములుగా ఎంపికైన నలుగురిలో ముగ్గురు మాత్రమే అంతిమంగా అంతరిక్ష యాత్ర చేయనున్నారు. తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన మానవసహిత 'గగన్‌యాన్' రోదసి ప్రయాణం పూర్తి చేయడం ద్వారా అంతరిక్ష యాత్రల సామర్థ్యం కలిగిన యూఎస్, రష్యా, చైనా దేశాల సరసన త్వరలో భారత్ కూడా చేరనుందనే వార్త మన ఆనందోత్సాహాలకు కారణం అవుతున్నది. 03 ఏప్రిల్ 1984న భారత తొలి వ్యోమగామి రాకేష్ శర్మ రష్యా రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి 7 రోజుల, 21 గంటల 40 నిమిషాల పాటు అంతరిక్షయానం చేసి తిరిగి క్షేమంగా తిరిగి రావడం మనకు ఇంకా గుర్తుంది. అంతరిక్షయానానికి ఎంపికైన 39 - 48 ఏండ్ల వయస్సు ఉన్న నలుగురు వ్యోమగాములకు 2,000 - 3,000 గంటల పాటు గగనయానం చేసిన విశేష అనుభవం కూడా ఉండడం విశేషం. తొలి స్వదేశీ రోదసి యాత్రకు ఎంపికైన వ్యోమగాముల్లో కేరళకు చెందిన 48 ఏండ్ల గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ నయ్యార్, చెన్నైకి చెందిన 42 ఏండ్ల గ్రూప్ కెప్టెన్ అజిత్ క్రిష్ణన్, యూపీకి చెందిన 42 ఏండ్ల గ్రూప్ కెప్టెన్ అంగద్? ప్రతాప్, లక్నోకు చెందిన 39 ఏండ్ల వింగ్ కమాండర్ శుభాంషు శుక్లా అనబడే అత్యున్నత వృత్తి అనుభవం కలిగిన వ్యోమగాములను ఎంపిక చేసి ఒక ఏడాదికి పైగా కఠోర శిక్షణను రష్యాలో, భారత అంతరిక్ష కేంద్రాల్లో అందిస్తున్నారు. రోదసి యాత్రకు ఎంపికైన వ్యోమగాములు అందరూ సూ-30, ఎంకెఐ, మిగ్-21, మిగ్-29, డోనియర్, హాక్, అన్-32 లాంటి పలు రకాలైన వ్యోమ నౌకలను సమర్థవంతంగా ఆకాశమార్గాన నడిపిన అనుభవం మెండుగా ఉండడంతో వారి ఎంపిక సులభం అయినట్లు తెలుస్తున్నది. ఇస్రో చేపట్టిన స్వదేశీ 'గగన్‌యాన్ మిషన్' ద్వారా ముగ్గురు వ్యోమగాములతో కూడిన మానవ సహిత వ్యోమనౌకలో భూమికి దగ్గరగా 400 కిమీ కక్ష్యలో 3 రోజుల పాటు ప్రయాణించిన అనంతరం భారత సముద్ర జలాల్లో దిగనుంది. మానవ రహిత గగన్‌యాన్-1 తొలి అంతరిక్ష యాత్ర 2024 చివరలో ప్రయోగించడానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ రోదసి ప్రయోగం తర్వాత 2025లో మానవ సహిత గగన్‌యాన్-2 యాత్రను చేపట్టి ఎంపికైన నలుగురు వ్యోమగాముల్లో అంతిమంగా ముగ్గురిని పంపించనున్నారు. గగన్‌యాన్ యాత్రకు సంబంధించిన తొలి ప్రయోగాలు 2006లో ప్రారంభమై 10,000 కోట్ల బడ్జెట్ కేటాయించినప్పటికీ సమయానుకూలంగా విడుదల కాకపోవడంతో కొంత ఆలస్యమై 2018 నుంచి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగి 2024లో ముగిసే విధంగా ప్రణాళికలు వేశారు. మానవ సహిత గగన్‌యాన్ వ్యోమనౌకను 2024 - 25 మధ్య కాలంలోప్రయోగించడానికి సిద్ధం అవుతున్నారు. మానవ సహిత భారత గగన్‌యాన్ మిషన్ ద్వారా సౌరకుటుంబ రహస్యాల గుట్టు విప్పడం, స్వదేశీ రోదసి టెక్నాలజీ రూపొందించడానికి బాటలు పడడం, భవిష్యత్తులో మానవ సహిత అంతరిక్ష యాత్రలు చేసే దేశాలతో జట్టుకట్టి మరికొన్ని అవసర ఆధునిక అంతరిక్ష పరిశోధనలు చేయడం, దేశాభివృద్ధికి ఊతం ఇవ్వగల అంతరిక్ష/పారిశ్రామిక పరిశోధనలు చేయడం, అంతరిక్ష రంగంలో ఉద్యోగ కల్పన ద్వారా మానవ వనరుల అభివృద్ధి, భారత యువత దృష్టిని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో సృజన/విలక్షణ ప్రయోగాలకు ద్వారాలు తెరవడం, ప్రపంచ శాంతి/భద్రతకు చేయూతనివ్వడం, ప్రపంచ దేశాల్లో భారత అంతరిక్ష రంగ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని రుజువు చేయడం, మానవ జీవనం సులభతరం చేయడం, మానవ సహిత రోదసి యాత్ర చేసిన ప్రపంచ దేశాల జాబితాలో చోటు దక్కించుకోవడం లాంటి ప్రయోజనాలను పొందడం జరుగుతుంది. నాలుగు దశాబ్దాల ఇస్రో సుదీర్ఘ ప్రయాణంలో మనదైన స్వదేశీ రాకెట్, మనదైన కౌంట్‌డౌన్, మనదైన శుభ సందర్భంలో మానవ సహిత భారత వ్యోమనౌక అంతరిక్షయానం చేయడానికి ఉవ్విళ్లూరడం ఆనందదాయకం. 1,800 కోట్ల నిధులతో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన శ్రీహరికోట 'పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ, మహేంద్రగిరి ఇస్రో కేంద్రంలో 'సెమీ-క్రయోజెనిక్ ఇంటిగ్రేటెడ్ ఇంజన్ అండ్ స్టేజ్ టెస్ట్ ఫెసిలిటీ', తిరువనంతపురం విఎస్‌ఎస్‌సి కేంద్రంలో 'ట్రైసోనిక్ విండ్‌టనెల్' ప్రాజెక్టులతో మానవ సహిత భారత రోదసి యాత్రలు కొత్తపుంతలు తొక్కనున్నాయి. యువతలో శాస్త్రీయ జిజ్ఞాసను పెంచుతూ, 21వ శతాబ్దంలో బలమైన అంతరిక్ష అంతర్జాతీయ శక్తిగా ఎదుగుతూ, 2035 నాటికి రోదసిలో అంతరిక్ష కేంద్రం సిద్ధం చేసే దిశగా భారత అంతరిక్ష రంగం సఫలం కావాలని విశ్వసిద్దాం, మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుందాం.

# ఈ ఆహారం నొప్పులను తగ్గిస్తుందట.....!

ఆర్థరైటిస్ లేదా కీళ్ల నొప్పుల సమస్య క్రమంగా శరీరానికి పెద్ద సమస్యగా మారుతుంది. ఒకప్పుడు వృద్ధులు ఈ సమస్యతో బాధపడేవారు. కానీ ఇప్పుడు ఈ సమస్య యువకుల్లో కూడా పెరుగుతోంది.నివేదికల ప్రకారం పురుషుల కంటే మహిళల్లో, అధిక బరువు ఉన్నవారిలో కీళ్లనొప్పులు ఎక్కువగా కనిపిస్తాయి. ఆర్థరైటిస్ కారణంగా, నొప్పి, దృఢత్వం, వాపు, మెడ, నడుము క్రింద నొప్పి వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. చెడు ఆహారపు అలవాట్లు లేదా ఇతర కారణాల వల్ల ప్రజలు వారి బాధితులుగా మారతారు. కానీ ఆర్థరైటిస్ లేదా కీళ్ల నొప్పుల ప్రభావాలను తగ్గించడానికి మంచి డైట్ ఫాలో అవ్వాలని చెబుతున్నారు నిపుణులు.నిపుణుల అభిప్రాయం ప్రకారం శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల ఆర్థరైటిస్ సమస్య వస్తుంది. ఇది ఆర్థరైటిస్‌కు కారణమయ్యే సమస్య దీనిని గౌటీ ఆర్థరైటిస్ అని కూడా పిలుస్తారు. యూరిక్ యాసిడ్ స్ఫటికాలు కీళ్లలో చేరడం ప్రారంభిస్తాయి. శరీరంలో అదనపు యూరిక్ ఆమ్లం ఏర్పడటం మొదలైనప్పుడు ఇలా జరుగుతుంది. నొప్పి పెరగడం, మోచేతులు, మోకాలు, వేళ్లు, చేతుల కణజాలాలకు చేరుకుంటుంది. డైట్ రిలీఫ్ నిపుణుడు మాట్లాడుతూ మెడిటరేనియన్ డైట్ ను అనుసరించడం వల్ల శరీరంలోని కీళ్ల నొప్పుల సమస్యను తగ్గించుకోవచ్చు. ఎందుకంటే ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలున్న అనేక ఆహారాలు ఉన్నాయి. ఈ ఆహారంలో తృణధాన్యాలు, కూరగాయలు, బీన్స్, గింజలు, విత్తనాలలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ వల్ల ఆరోగ్యకరమైన బరువును కూడా మెయింటైన్ చేయవచ్చని డైటీషియన్ తెలిపారు. కొవ్వు కణజాలం వల్ల శరీరంలో వాపు సమస్య పెరుగుతుంది. ఆరోగ్యకరమైన బరువు కోసం కూరగాయలు, పండ్లు, పెరుగు, బీన్స్, చేపలు, ఆలివ్ నూనెలను తినాలని డైటీషియన్లు చెబుతున్నారు. కానీ వాటిని తినేటప్పుడు పరిమితిని గుర్తుంచుకోవాలి. అంతే కాకుండా పన్నీర్, గుడ్లు, గింజలు వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాలను కూడా ఆహారంలో చేర్చుకోవాలి. మీరు నాన్ వెజిటేరియన్ అయితే అందులో రెడ్ మీట్ కూడా తినవచ్చు. 2020లో బిగ్ సైన్స్ మ్యాగజైన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, మోకాలి నొప్పిని తగ్గించడంలో మెడిటరేనియన్ ఆహారం సహాయపడుతుంది.




# పాలలో చక్కెర వేసుకుంటున్నారా.....



పాలు ఆరోగ్యానికి మంచిది. ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు ప్రిజర్వుడు పాలతో ఆరోగ్యం సంగతి దేవుడెరుగు%ా% కొత్తకొత్త వ్యాధులు మోపవుతున్నాయి. ఇక తాగే పాలు రుచిగా ఉండడానికి అందులో చక్కెర, బెల్లం, తేనె వంటికి కలుపుతాం. కొందరు వివిధ రకాల పొడులు కలుపుతారు. పాలల్లో మనం కలుపుకునే చక్కెరతో మరింత ముప్పుగా మారుతోందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చక్కెరతోపాటు నాలుగు రకాల పదార్థాలు కొలుపొద్దని సూచిస్తున్నారు. చక్కెర..: పాలు తాగే చాలా మంది అందులో చక్కెర కలుపుకుంటారు. పిల్లలకు కూడా పాలల్లో పంచదార కలిపి తాగిస్తారు. అయితే పాలల్లో పంచదార కలిపితే క్యాలరీలు మరింత పెరుతాయట. పాలల్లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. దానికి చక్కెర కపడం వలన క్యాలరీలు మరింత పెరిగి బరువు పెరుగుతారు. ఈ విషయం చాలా మందికి తెలియదు. దీంతో పంచదార కలిపి తాగుతారు, తాగిస్తారు. ఇలా తాగితే షుగర్ వ్యాధి వచ్చే అవకాశాలు పెరుగుతాయట. పాలు, పంచదార కలయిక జీర్ణక్రియపై ప్రభావం చూపుతాయట. ఎసిడిటీ, మలబద్ధకం, డయేరియా, పైల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుందట. చాక్లెట్ సిరప్: పాల రుచి పెంచడానికి కొందరు చాక్లెట్ సిరప్ కలుపుకుంటారు. అయితే పాలల్లో చాక్లెట్ సిరప్ కలిపి తాగడం వలన శరీరంలో రిఫైన్ చేయని కొవ్వులు పెరుగుతాయి. ఇది కూడా బరువు పెరగడానికి, రక్తంలో షుగర్ లెవల్స్ పెరగడానికి కారణమవుతుంది. పలురకాల సమస్యలకు కారణమవుతుంది. కెఫిన్: చాలామంది పాలతో టీ లేదా కాఫీ తాగుతారు. అది కూడా ఆరోగ్యానికి హానికరమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కెఫిన్ పాలలో కలిపితే పాలలో పోషకాలు శరీరానికి అందకుండా చేస్తుంది. కెఫిన్ కారణంగా నిద్ర లేమి, హార్ట్ బీట్ పెరగడం, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కృత్రిమ స్వీటెనర్లు..: ఇక పాలలో తీపి పెరగడానికి కొందరు కృత్రిమ స్వీటెనర్లు వాడతారు. కానీ, ఇవి చక్కెరకన్నా ప్రమాదకరమని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కృత్రిమ స్వీటెనర్ల కలపడం వలన వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది. కొవ్వులు పెరుగుతాయి. అజీర్ణ సమస్య వచ్చే అవకాశం ఉంది.

# ఈ సమస్యతో బాధపడేవారు బనానా చిప్స్‌ను తీసుకోకూడదు!




పండ్లు తినడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది. అయితే, అరటిపండ్లను వివిధ రకాల ఆహారాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు.అందులో బనానా చిప్స్ కూడా ఒకటి. ఇది చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు ఇష్టంగా తింటారు. ఈ ఆహారాలను ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిదా.. కాదనే దానిపై చాలా మందికి సందేహాలు ఉన్నాయి.బనానా చిప్స్‌లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కానీ బయట కొని తినడం కంటే ఇంట్లో తయారు చేసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మంది చిప్స్ తినడానికి ఇష్టపడతారు. అరటిపండు చిప్స్ ఎక్కువగా తినండి. అయితే, కొందరు వీటిని తినకూడదు. ముఖ్యంగా మైగ్రేన్ సమస్యలతో బాధపడేవారు వీటిని తీసుకోకూడదు. ఇందులో టైరమైన్ అనే పదార్థం ఉంటుందని, ఇది మైగ్రేన్ సమస్యలను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

# చికెన్‌లో ఈ పార్ట్ తింటున్నారా..?



'చికెన్‌లో ఎక్కువగా ప్రోటీన్ ఉంటుంది. దీనిలో పిండి పదార్థాలు, కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే బరువు తగ్గేందుకు ఎక్కువగా హెల్ప్ అవుతుంది. అందరికీ అందుబాటులో ఉండే చికెన్ మిగతా నాన్‌వెజ్ ఐటెమ్స్ కంటే కాస్తా తక్కువ ధరలోనే లభిస్తుంది'. చికెన్‌ను చిన్న నుంచి పెద్దల వరకు ఎంతో ఇష్టంగా తింటారు. ఎక్కువగా డైట్ చేసేవారు గ్రిల్డ్ చికెన్ ను ఎక్కువగా తింటుంటారు. డాక్టర్లు కూడా చికెన్ ఎక్కువగా తింటే ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే చాలా మందికి చికెన్ లో ఏ భాగం మంచిది? కోడి చర్మం ఆరోగ్యానికి ప్రమాదకరమా? చికెన్ లో ఏ చికెన్ మంచిది? చికెన్ తింటే బరువు నిజంగా కంట్రోల్ లో ఉంటుందా? అనే సందేహాలు చాలా మందిలో తలెత్తే ఉంటాయి. కాగా తాజాగా నిపుణులు వీటిపై క్లారిటీ ఇచ్చారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..చికెన్ తాజాగా ఉండేందుకు కెమికల్స్ కలిపే చాన్స్ ఉంది. కాబట్టి చికెన్ స్కిన్ తినడం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇప్పటికే కార్డియాలజిస్టులు చికెన్ స్కిన్ తినకూడదని, స్కిన్ లెస్ చికెన్ తింటేనే మేలని సలహా ఇచ్చారు. ఎందుకంటే చికెన్ స్కిన్ లో అసంతృప్తి కొవ్వు అధికంగా ఉంటుంది. అలాగే చికెన్ తోలులో కేలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి అధిక రక్తపోటుకు దారి తీసే అవకాశాలున్నాయి.చికెన్ తోలులో ఒమేగా 3 అండ్ ఒమేగా 6 కొవ్వులు ఉంటాయి. కాబట్టి నెలలో రెండు సార్లు తింటే ఏం ప్రాబ్లమ్ ఉండదని చెబుతున్నారు. అయితే చికెన్ లో ఏ భాగం మంచిదంటే? చికెన్ బ్రెస్ట్ లో ప్రోటీన్లు ఉంటాయి. ఇది బరువును కంట్రోల్ లో ఉంచడమే కాకుండా కండరాల నిర్మాణానికి చికెన్ బ్రెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందంటున్నారు. చికెన్ తోడలో ఎక్కువ గా ఫ్యాట్ ఉంటుంది కాబట్టి చికెన్ ను ఫ్రైడ్ కంటే గ్రిల్ చేసి తినడం మేలు. గ్రిల్ చికెన్ తింటే బరువు పెరగరు. ఫామ్ చికెన్ కంటే ఫారం చికెన్ తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# సెలబ్రిటీ ఎనర్జీ అంటే ఏమిటి....?



మీరు నలుగురిలో కలిసి పోవడానికి ఇబ్బంది పడుతుంటారా? ముఖ్యమైన సందర్భాల్లో భయం లేదా నిర్మొహ మాటం అడ్డుపడుతున్నాయా? గొప్ప టాలెంట్ ఉండి కూడా ఇతరులు గుర్తించేలా వ్యవహరించలేకపోతున్నారా? అయితే మీరు 'సెలబ్రిటీ ఎనర్జీ'ని ప్రాక్టీస్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల అందరిలో మీరే ప్రత్యేకంగా నిలుస్తారు. ఇతరులకు ఆకర్షణీయంగా అనిపిస్తారు. అనేక అంశాల్లో మీరే రోల్ మోడల్‌గా మారే చాన్స్ కూడా రావచ్చు. అదెలా సాధ్యం? అసలు సెలబ్రిటీ ఎనర్జీ ఏంటి? అనే కదా సందేహం. మిమ్మల్ని అన్ని విషయాల్లో శక్తివంతంగా, ఆకర్షణీయంగా మార్చగలిగే మానిఫెస్టేషన్ టెక్నిక్ ఇది. 'సెలబ్రిటీ ఎనర్జీ' అనేది ఇతరులకంటే మీరే గొప్పగా ఉండాలన్న ఆరాటంతో రెడ్ కార్పెట్ క్షణాలను, అహంకారాన్ని పునరావృతం చేయడం మాత్రం అస్సలు కాదిక్కడ. కాకపోతే మిమ్మల్ని మీరు గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిగా తీర్చిదిద్దుకోవడం ప్రధాన ఉద్దేశం. ఇతరులను ఆకర్షించగలిగే ఆత్మ విశ్వాసం, నడవడికి, పలు విషయాల్లో నైపుణ్యం కలిగి ఉండటం వంటివి ఇందులో భాగం.

# ఈ ఆకుతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు?

బిర్యానీ ఆకులతో మనకు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బిర్యాని ఆకు వల్ల నిద్రలేమి సమస్య చాలా ఈజీగా పరిష్కారం అవుతుంది. బిర్యానీ ఆకులు మీ శరీరానికి విశ్రాంతిని అందించడంలో ఎంతగానో సహాయపడతాయి. ఇవి మీ మెదడు పనితీరును శాంతపరచి నిద్రలేమిని దూరం చేస్తుంది. నిద్రపోయే ముందు మీ గదిలో నాలుగు బిర్యానీ ఆకులను కాల్చి వాసన పీల్చినా, లేదంటే, ఒక చెంబు నీళ్లల్లో రెండు మూడు బిర్యానీ ఆకులు వేసి మరిగించి ఆ నీటిని తాగినా కూడా మంచి నిద్రకు దారితీస్తుంది.రెండు లేదా మూడు బిర్యానీ ఆకులను తీసుకుని వాటిని ఒక గదిలో కాల్చటం వల్ల వాటి నుంచి పొగ వ్యాపిస్తుంది. ఈ సమయంలో ఆ గది తలుపులు మూసివేయాలి. ఆ విధంగా ఒక 10 నిమిషాల పాటు తలుపులను మూసి ఉంచాలి. దాంతో ఆ పొగ గదిలో అంతటా బాగా వ్యాపిస్తుంది. ఆ తర్వాత గదిలో మంచి వాసన వస్తుంది. ఆ వాసనను పీల్చుకుంటే కూడా మంచిది. ఇలా చేస్తే మనస్సు ప్రశాంతంగా మారుతుంది. ఒత్తిడి, ఆందోళన అంతా మటుమాయం అవుతుంది. అంతేకాదు, మీ రూమ్ అంతా సువాసనా భరితంగా ఉంటుంది. దోమలు ఉంటే కూడా పారిపోతాయి. బిర్యానీ ఆకులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్మమేటరీ లక్షణాలు ఉన్నాయి.అందుకే దీనిని శతాబ్దాలుగా ప్రకృతి వైద్యంలో ఉపయోగిస్తున్నారు. సతత హరిత పొద అయిన లారెల్ మొక్క నుండి బిర్యానీ ఆకులు వస్తాయి. ఈ మూలిక ఆకులు నూనె, ఔషధాల తయారీకి కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం, బిర్యానీ ఆకులు వేడిని కలిగిస్తాయి. అందువల్ల కఫ, వాత దోషాలను తొలగిస్తుంది.



అంతేకాదు..బిర్యానీ ఆకును కాల్చి ఆ వాసన పీల్చటం వల్ల మనస్సు ప్రశాంతత కలుగుతుంది. ఈ ఆకును బిర్యానీలో ఉపయోగించటం వలన బిర్యానీకి ఒక రకమైన రుచి, వాసన వస్తాయి.ఈ ఆకులు ఆహారం రుచిని పెంచడమే కాకుండా పోషకాలను కూడా పెంచుతాయి. బిర్యానీ ఆకులో ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఈ విషయం తెలియక చాలా మంది ఇది ఒక మసాలా అకుగానే భావిస్తారు. అయితే ఈ ఆకులో ఉన్న ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. బిర్యానీ ఆకులతో చేసిన టీ తాగడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనేక పరిశోధనలు చెప్పగా, దీన్ని తినడమే కాకుండా ఇంటిలోపల కాల్చడం, వాసన పీల్చడం వల్ల కూడా అనేక వ్యాధులు నయమవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. ఆ విధంగా ఒక 10 నిమిషాల పాటు తలుపులను మూసి ఉంచాలి. దాంతో ఆ పొగ గదిలో అంతటా బాగా వ్యాపిస్తుంది. ఆ తర్వాత గదిలో మంచి వాసన వస్తుంది. ఆ వాసనను పీల్చుకుంటే కూడా మంచిది. ఇలా చేస్తే మనస్సు ప్రశాంతంగా మారుతుంది. ఒత్తిడి, ఆందోళన అంతా మటుమాయం అవుతుంది.

# బోలెడన్నీ ప్రయోజనాల కిస్మిస్ వాటర్...!



నిజానికి ఎండుద్రాక్షలో ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఎండుద్రాక్ష తింటే రక్తపోటు(బీపీ), మధుమేహం(షుగర్) కంట్రోల్‌లో ఉంటాయి. ఆకలి వేసినప్పుడు స్నాక్స్ గా వీటిని తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.ఎండుద్రాక్షలోని పీచు జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, డయేరియాను నివారిస్తుంది. కిస్మిస్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల గుండెకు హాని కలగకుండా రక్షిస్తాయి. కాల్షియం, పొటాషియం అధికంగా ఉండే కిస్మిస్ పాలలో కలిపి తింటే బోన్స్ స్ట్రాంగ్ గా తయారవుతాయి. కిస్మిస్ లో ఉండే సహజమైన చక్కెరలు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. వీటిలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు చర్మ కణాల నష్టం నుంచి కాపాడతాయి. స్కిన్ ముడతలు రాకుండా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఇన్ని ప్రయోజనాలున్న ఎండుద్రాక్ష నీరు ప్రతి రోజూ తీసుకున్నట్లైతే శరీరంలోని వ్యర్థాలను తొలగించడంతో ఎంతో మేలు చేస్తుందని తాజాగా నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు పాలీఫెనాల్స్, ఫ్రీరాడికల్స్ తో పోరాడతాయి. కాగా ప్రతి రోజూ వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరం దృఢంగా తయారవుతుందని తాజాగా నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ప్రయోజనాలున్న ఎండుద్రాక్ష నీరు ప్రతి రోజూ తీసుకున్నట్లైతే శరీరంలోని వ్యర్థాలను తొలగించడంతో ఎంతో మేలు చేస్తుందని తాజాగా నిపుణులు చెబుతున్నారు.

గరుడ వార్త





దిల్ రాజు నిర్మాణంలో పరుశురామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ సినిమాను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దిల్ రాజు నిర్మాణంలో పరుశురామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అసలైతే సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నారు. కానీ షూటింగ్ పనులు ఆలస్యం కావడంతో సమ్మర్ కు షిఫ్ట్ చేశారు. ఇక మొత్తానికి సినిమాను ఏప్రిల్ లో విడుదల చేయబోతున్నారు. అయితే మరోవైపు విజయ్ జెర్సీ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తో కూడా ఒక సినిమాను సెట్స్ పైకి తీసుకువచ్చాడు. ఈ సినిమా షూటింగ్ కూడా కొంతవరకు ఫినిష్ అయ్యింది. ఇక ఇవి షూటింగ్ దశంలో ఉండగానే మరి కొన్ని ప్రాజెక్టులను ఒకే చేసే దిశగా విజయ్ అడుగులు వేస్తూ ఉన్నాడు. పెద్ద సినిమాలకే అసలు దెబ్బ రీసెంట్ రవి కిరణ్ కోలా అనే దర్శకుడు చెప్పిన కథకు ఓకే చెప్పినట్లుగా తెలుస్తోంది. అతను ఇంతకుముందు రాజావారు రానివారు అనే సినిమా చేశాడు. అలాగే మరో టాలెంటెడ్ దర్శకుడికి కూడా విజయ్ గ్రీన్ సిగ్నల్

## వ్యాటే ఛాన్స్!



ఇచ్చినట్లుగా తెలుస్తోంది. విశ్వక్ సేన్ తో అశోకవనంలో అర్జున కళ్యాణం అనే సినిమాను డైరెక్ట్ చేసిన విద్యాసాగర్ చింత చాలా రోజులుగా విజయ్ తో సినిమా చేయాలని అనుకుంటున్నాడు. ఇక మొదట అతను దిల్ రాజు దగ్గరికి వెళ్లి కథ గురించి చెప్పగా వెంటనే విజయ్ డేట్స్ అడిగినట్లుగా తెలుస్తోంది. దాదాపు ఈ కాంబినేషన్ కూడా ఓకే అయినట్లు సమాచారం. దిల్ రాజు ఫ్యామిలీ స్టార్ ఫినిష్ అవ్వగానే విద్యాసాగర్ ప్రాజెక్టుపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ ఒకవైపు ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకుంటూనే మరొకవైపు యూత్ కి కనెక్ట్ అయ్యే కథలను కూడా సెలెక్ట్ చేసుకుంటూ ఉన్నాడు. ప్రతి కథ రొటీన్ గా ఉండకుండా ఎంతో కొంత కొత్తగా ఉండేలా కూడా అతను జాగ్రత్తలు తీసుకుంటూ ఉన్నాడు. ఇక ఇప్పుడు కొత్త దర్శకుడు విద్యాసాగర్ చెప్పిన కథ కూడా ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తోనే రాబోతున్నట్లు సమాచారం. ఫ్యామిలీ స్టార్ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ కూడా త్వరలోనే రాబోతున్నాయి. ఈ సినిమా ఏప్రిల్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా విడుదల కానుంది.



## నాని షాక్ ఇచ్చినట్లున్నాడే?

ఇక మరోవైపు అదే ప్రొడక్షన్లో నాని మరొక సినిమా చేసేందుకు ఒప్పుకున్న విషయం తెలిసిందే. నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం పవర్ ఫుల్ లైనప్ తో డిఫరెంట్ కాన్సెప్ట్ లతో తన మార్కెట్ను పెంచుకునే దిశగా అడుగులు వేస్తూ ఉన్నాడు. గత ఏడాది దసరా -హాయ్ నాన్న సినిమాలతో సాలిడ్ సక్సెస్ లను అందుకున్న నాని ఇప్పుడు కూడా అదే తరహాలో అడుగులు వేసే విధంగా ప్రాజెక్టులను ఓకే చేస్తూ ఉన్నాడు. ప్రస్తుతం సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. డివివి.దానయ్య నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తూ ఉన్నాడు దాదాపు షూటింగ్ కూడా తుది దశకు చేరుకుంది. ఇక మరోవైపు అదే ప్రొడక్షన్లో నాని మరొక సినిమా చేసేందుకు ఒప్పుకున్న విషయం తెలిసిందే. యువ దర్శకుడు సుజిత్ కాంబినేషన్లో రాబోతున్న ఆ సినిమాపై కూడా ఇటీవల నాని పుట్టినరోజున అధికారికంగా క్లారిటీ ఇచ్చేశారు. ఈ సినిమా షూటింగ్ కూడా త్వరలోనే స్టార్ట్ కానుంది. ఇక నాని లిస్టులో బలగం దర్శకుడు కూడా ఉన్నాడు. వేణు ఇదివరకే రెండు మూడు సార్లు నానిని కలిసి కథపై చర్చలు జరిపాడు. తెలంగాణ బ్యాక్ డ్రాప్ లోనే 1980 కాలం నాటికి తగ్గట్టుగా ఆ సినిమా ఉండబోతుందట. ఇక నాని కూడా దాదాపు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. అలాగే నాని లిస్టులో దసరా దర్శకుడు శ్రీకాంత్ కూడా ఉన్నాడు. అతను కూడా ఒక కథను సిద్ధం చేశాడు. అయితే కొన్ని మార్పులు కావాలి అని నాని అడగడంతో మళ్ళీ స్క్రిప్ట్ పై అతను రీ వర్క్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే మరో డైరెక్టర్ కి నాని ఇటీవల పెద్ద షాక్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అతను మరెవరో కాదు హిట్ సిరీస్ లతో మంచి క్రేజ్ అందుకున్న శైలేష్ కొలను. ఇటీవల అతను డైరెక్ట్ చేసిన సైంధవ్ సినిమా సంక్రాంతికి వచ్చింది. ఈ సినిమా దారుణంగా డిజాస్టర్ అయిన విషయం తెలిసిందే. ఇక అంతకుముందే నానితో హిట్ 3 సినిమాను అనౌన్స్ చేసిన శైలేష్, హిట్ 2లో నాని క్యారెక్టర్ కు సంబంధించిన ఒక సీన్ కూడా చివరలో హైలెట్ చేశాడు. అర్జున్ సర్కార్ అనే క్యారెక్టర్ కూడా నానికి బాగానే నచ్చింది. అసలైతే ఈ ప్రాజెక్టు సమ్మర్ లోనే మొదలు కావాల్సింది. కానీ సైంధవ్ సినిమా దారుణంగా డిజాస్టర్ కావడంతో శైలేష్ తో నాని మరోసారి చర్చలు జరపాల్సి వచ్చింది. హిట్ 3 స్క్రిప్ట్ కూడా అంతగా కాన్ఫిడెంట్ అనిపించకపోవడంతో మళ్లీ పూర్తిస్థాయిలో రివర్క్ చేయాలి అని సూచించినట్లు సమాచారం. దీంతో శైలేష్ మొదటి నుంచి కథను సరికొత్తగా రూపొందిస్తున్నట్లు సమాచారం. సైంధవ కొట్టిన దెబ్బతో శైలేష్ కు ఇప్పుడు మరో హీరోలు అవకాశం ఇవ్వడం కష్టమే. కాబట్టి నానిని ఇదే కథతో త్వరగా మెప్పించాల్సిన అవసరం ఉంది. మరి ఆ దిశగా శైలేష్ అడుగులు వేస్తాడో లేదో చూడాలి.

## అదే హైలెట్ కానుందట



ఈ సినిమాలో రవితేజ మాస్ అండ్ యాక్షన్ నటన సినిమాకు హైలైట్ అవ్వబోతున్నట్లు యూనిట్ సభ్యులు చెబుతున్నారు. రవితేజ హీరోగా ఇటీవల వచ్చిన ఈగల్ సినిమా నిరాశ పరిచిన విషయం తెల్సిందే. పాన్ ఇండియా రేంజ్ లో కచ్చితంగా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. కానీ రవితేజ మరోసారి ఫ్యాన్స్ ని మరియు ప్రేక్షకులను నిరాశ పరిచాడు. ప్రస్తుతం అందరి దృష్టి కూడా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టర్ బచ్చన్ సినిమా పై ఉంది. బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ రైడ్ కి ఇది రీమేక్ అనే విషయం అధికారికంగానే ప్రకటించారు. ఒక వైపు హిందీలో రైడ్ కి సీక్వెల్ రూపొందుతూ ఉంటే మరో వైపు తెలుగు లో సీక్వెల్ రూపొందుతోంది.ప్రభుత్వ ఆఫీసర్గా రవితేజను ఈ సినిమాలో చూడబోతున్నాం. రైడ్ కథాంశంలో తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా మార్పులు చేర్పులు చేసి మిస్టర్ బచ్చన్ ను రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ సినిమాలో రవితేజ మాస్ అండ్ యాక్షన్ నటన సినిమాకు హైలైట్ అవ్వబోతున్నట్లు యూనిట్ సభ్యులు చెబుతున్నారు. రవితేజ ఈ సినిమాలో తన నిజ వయసుకు కాస్త అటు ఇటుగా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేసిన దర్శకుడు హరీష్ శంకర్ త్వరలోనే మరో షెడ్యూల్ ను కూడా మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. గతంలో రీమేక్ చేసి హిట్ కొట్టిన రికార్డ్ ఉన్న హరీష్ శంకర్ ఈ సినిమా తో రవితేజకు హిట్ ఇవ్వడం ఖాయం అన్నట్లుగా ఫ్యాన్స్ ధీమాతో ఉన్నారు. పవన్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ను మధ్యలో ఉంచి రవితేజ తో ఈ సినిమాను దర్శకుడు చేస్తున్నాడు. ఏపీ లో ఎన్నికలు పూర్తి అయ్యేప్పటికి మిస్టర్ బచ్చన్ ను ముగించి, ఆ తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ ను పునః ప్రారంభించే అవకాశాలు ఉన్నాయట.



## నా బాధ్యత చాలా పెరిగింది


పుష్ప 2 పై తాజాగా శ్రీవల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ... పుష్ప 2 షూటింగ్‌కి వెళ్లిన సమయంలో నా సొంతం ఫ్యామిలీకి తిరిగి వెళ్లినట్లు అనిపించింది. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పుష్ప వచ్చి చాలా కాలం అవుతున్న కూడా ఆ సినిమా పాటలు మరియు సన్నివేశాలు సోషల్ మీడియా ను ఇంకా షేక్ చేస్తూనే ఉన్నాయి. సినిమాలోని బన్నీ పాత్ర తో పాటు రష్మికి మందన్న పోషించిన శ్రీవల్లి పాత్ర కూడా చాలా స్పెషల్ అనడంలో సందేహం లేదు. పుష్ప సినిమా చివర్లో హీరో, హీరోయిన్ పెళ్లి అయినట్లుగా చూపించారు. కనుక పుష్ప 2 లో బన్నీ కి రష్మిక భార్య గా కనిపించబోతుంది. పుష్ప రాజ్ మరియు శ్రీవల్లి వైవాహిక జీవితం ఎలా ఉంటుంది.. పుష్ప తన బిజినెస్ ను ఎలాంటి ఎత్తులకు తీసుకు వెళ్లాడు, అక్కడ ఆయన ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి అనేది పుష్ప 2లో చూపించే అవకాశాలు ఉన్నాయి. పుష్ప 2 పై తాజాగా శ్రీవల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ... పుష్ప 2 షూటింగ్ కి వెళ్లిన సమయంలో నా సొంతం ఫ్యామిలీకి తిరిగి వెళ్లినట్లు అనిపించింది. ఈ సినిమాలో పుష్ప రాజ్ భార్య పాత్రలో కనిపించబోతున్నాను. పెళ్లి తర్వాత సహజంగానే బాధ్యతలు పెరుగుతాయి. అలాగే పుష్ప 2 లో కూడా నా పాత్రకు చాలా బాధ్యత ఉంటుంది. యానిమల్ సినిమాలో హీరో కు భార్య పాత్ర లో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ రష్మిక మందన్న కచ్చితంగా పుష్ప 2 లో కూడా మంచి నటనతో పుష్ప రాజ్ యొక్క భార్య గా కనిపించడం ఖాయం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. పుష్ప 2 సినిమా షూటింగ్ పాటలు మినహా దాదాపుగా రష్మిక మందన్న పూర్తి చేసిందనే వార్తలు వస్తున్నాయి. సుకుమార్ ప్రతి సన్నివేశాన్ని, ప్రతి షాట్ ను కూడా ఎంతో జాగ్రత్తగా తీస్తున్నాడని పలువురు యూనిట్ సభ్యులు అన్నారు. రష్మిక మందన్న కూడా సుకుమార్ వర్కింగ్ స్టైల్ పై సూపర్ అంటూ కామెంట్స్ చేసింది.

## భర్తను అన్ ఫాలో చేసిన నయన్?



ప్రస్తుతం నయనతార తన భర్త విఘ్నేష్ శివన్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతోంది. అతడిని ఇంతకు ముందు అన్‌ఫాలో చేసినా అది పొరపాటున జరిగి ఉంటుందని భావిస్తున్నారు. సౌత్ స్టార్ హీరోయిన్ నయనతార ఇన్‌స్టాగ్రామ్‌లో తన భర్త విఘ్నేష్ శివన్‌ను అన్‌ఫాలో చేసినట్లు కథనాలు రావడం అభిమానులను కంగారు పెట్టింది. దీనిపై ఆన్‌లైన్‌లో రకరకాల ఊహాగానాలు సాగాయి. ఇంతకుముందు దీనిపై రెడ్డిట్ పోస్ట్ వైరల్ కాగా.. ఆ ఇద్దరి బంధంలో ఏం జరిగిందో అంటూ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఫైర్ యాడెడ్ టు ది పెట్రోల్! అన్న చందంగా నయనతార క్రిప్టిక్ పోస్ట్ మంటలు రేపింది. ఈ పోస్ట్ లో 'కన్నీళ్లు ఉబికి వస్తున్నప్పుడు కూడా .. ఇదే నాకు మిగిలింది అని చెప్పడం కూడా మానదు' అంటూ సందేహాన్ని రాజేసే వ్యాఖ్యను జోడించింది. ఆమె కళ్ళలో కన్నీళ్లతో కూడా ఉంది. ఈ వింత మెసేజ్ ఒక్కసారిగా చాలా సందేహాలకు తెరలేపింది. నయనతార -విఘ్నేష్ శివన్ ల మధ్య ఏం జరుగుతోంది? అంతా సవ్యంగానే ఉందా? అంటూ ఊహాగానాలకు ఆజ్యం పోసింది.ప్రస్తుతం నయనతార తన భర్త విఘ్నేష్ శివన్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతోంది. అతడిని ఇంతకు ముందు అన్‌ఫాలో చేసినా అది పొరపాటున జరిగి ఉంటుందని భావిస్తున్నారు. వారు గతంలో షేర్ చేసిన ఫోటోలు ఆమె ప్రొఫైల్‌లో ఉన్నాయి. నిజానికి ఈ జంట సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్ గా ఉన్నారు. వారి సంబంధం గురించి బహిరంగంగా ప్రతిదీ అభిమానులకు చెబుతుంటారు. వారి కవలలు ఉయిర్ - ఉలాగ్‌లయ అందమైన ఫోటోలను కూడా షేర్ చేస్తుంటారు. ఒకరిని విడిచి ఒకరు ఉండలేనంత అన్యోన్యంగా కనిపిస్తుంటారు. కానీ ఇంతలోనే ఇప్పుడు ఈ వార్తలు అభిమానులను గందరగోళంలోకి నెట్టేస్తున్నాయి. ఇటీవల ప్రేమికుల రోజున విదేశాల్లో రొమాంటిక్ యాత్రను సాగించిన నయన్ - విఘ్నేష్ నుంచి ఇది ఊహించనిది. అసలేం జరుగుతోందో అంటూ అభిమానులు గందరగోళంలో ఉన్నారు. అయితే అన్నిటికీ ఈ జంట నుంచి సరైన సమాధానం రావాల్సి ఉంటుంది. ఇప్పుడే ఈ జంటపై అనవసర వ్యాఖ్యలు చేయడం తగదు!

## న్యూజిలాండ్ అందాలకు విరానిక ఫిదా..



మంచు విష్ణు కన్నప్ప మూవీ షూటింగ్ ప్రస్తుతం న్యూజిలాండ్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే. రెండో షెడ్యూల్‌ను ఇటీవలె ప్రారంభించారు. ఇక ఈ మూవీ సెట్స్‌లోనే మంచు విరానిక కూడా సందడి చేస్తున్నారు. వెడ్డింగ్ యానివర్సరీ అంటూ స్పెషల్ సర్ ప్రైజ్ కూడా ఇచ్చాడు మంచు విష్ణు.


మంచు విష్ణు ప్రస్తుతం కన్నప్ప షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నాడు. కన్నప్ప చిత్రాన్ని పాన్ ఇండియా వైడ్‌గా ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్ వంటి వారు కూడా ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. మోహన్ బాబు, మంచు విష్ణు ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సినిమా షూటింగ్ అంతా కూడా న్యూజిలాండ్‌లోనే ఉండబోతోంది. అందుకే గత ఏడాది 90 రోజుల పాటు నిర్విరామంగా ఫస్ట్ షెడ్యూల్‌ను సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేశారు. ఇక ఇప్పుడు రెండో షెడ్యూల్‌ను ప్రారంభించారు. మంచు విష్ణు తమ పెళ్లి రోజు కానుకగా విరానికకు స్పెషల్ సర్ ప్రైజ్ ఇచ్చాడు. విమానంలో తీసుకెళ్లి న్యూజిలాండ్ అందాలను చూపించాడు. దీంతో విరానిక ఫుల్ ఖుషీ అయ్యారు. విరానిక ఇప్పుడు కన్నప్ప సెట్స్‌లో సందడి చేస్తోంది. న్యూజిలాండ్ అందాలను తన కెమెరాలో బంధిస్తోంది. అక్కడి అందాలను ముగ్ధురాలైపోతోన్నారు. తాజాగా ఆమె తన ఇన్ స్టా స్టోరీలో పెట్టిన వీడియోలు, ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సెట్స్‌లో ఇలా ఈ రోజు ఇంద్రధనస్సు కనిపించిందంటూ విరానిక తన ఇన్ స్టా స్టోరీలో పెట్టిన వీడియో, ఫోటోలు వైరల్ అవుతున్నాయి. మొత్తానికి న్యూజిలాండ్ అందాలను మాత్రం విరానిక ఆస్వాదిస్తున్నట్టుగా కనిపిస్తోంది. కన్నప్ప సినిమాను హాలీవుడ్ లెవెల్లో తెరకెక్కిస్తున్నారన్న సంగతి తెలిసిందే. మహాభారతం సీరియల్‌ను తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ కన్నప్పను తెరకెక్కిస్తున్నాడు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీని మోహన్ బాబు ప్రొడ్యూస్ చేస్తున్నాడు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయి మాధవ్, తోట ప్రసాద్ వంటి వారు రచనా సహకారం చేశారు.


## పొట్టి డ్రెస్సులో అషు పాప..



కిల్లర్ లుక్స్ రీసెంట్ గా రెడ్ కలర్ డ్రెస్సులో లెగ్స్ అందాలు మరింత వైరల్ అయ్యే విధంగా ఫోటో లకు స్టిల్ ఇచ్చింది. సోషల్ మీడియాలో మొదట మంచి క్రేజ్ అందుకున్న అషు రెడ్డి ఆ తర్వాత వరుస ఇంటర్వ్యూలతో కూడా ఎంటర్టైన్మెంట్ వరల్డ్ లో హాట్ టాపిక్ గా మారిపోయింది. ఇక అమ్మడు ఆర్జీవి తో చేసిన ఒక బోల్డ్ ఇంటర్వ్యూ కూడా బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆర్జీవి అమ్మడి చేతిలో చెంపదెబ్బ కూడా తిన్నాడు. ఆ తర్వాత ఆమెకు క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. అనంతరం బిగ్ బాస్ లో కూడా అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇక సోషల్ మీడియాలో నిత్యం తన గ్లామరస్ అందాలతో కూడా కూడా అమ్మడు వైరల్ అవుతూనే ఉంటుంది. రీసెంట్ గా మరోసారి ఊహించని తరహాలో అందంగా దర్శనమిచ్చింది. ఇన్ స్టాగ్రామ్ లో ఎప్పటికప్పుడు తన అందంతో ఉనికిని చాటుకునే ఈ బ్యూటీ ఫాలోవర్స్ సంఖ్యను గట్టిగానే పెంచుకుంటుంది. ఇక ఘాటైన సొగసులతో ఫోటోలకు పోజులు ఇవ్వడం లో కూడా అమ్మడి స్టైలే వేరు అని చెప్పవచ్చు. రీసెంట్‌గా రెడ్ కలర్ డ్రెస్సులో లెగ్స్ అందా లు మరింత వైరల్ అయ్యే విధంగా ఫోటోలకు స్టిల్ ఇచ్చింది. గతంలో ఇంతకంటే ఘాటైన డ్రెస్లలో కూడా కనిపించిన అషు రెడ్డి ఇప్పుడు మాత్రం మరింత అందంగా ఉంది అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అంతేకాకుండా ఈ బ్యూటీ ఎలాంటి డ్రెస్ వేసిన కూడా చాలా అందంగా ఉందని మరికొందరు చెబుతున్నారు. ఇక సినిమాలలో అవకాశాలు వస్తున్నా రాకపోయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం అషు రెడ్డి ఎప్పుడు చలాకీగా కనిపిస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు కొన్ని రియాలిటీ షోలలో కూడా కనిపిస్తోంది. బిగ్ బాస్ సీజన్ 3 లో అమ్మడు మంచి క్రేజ్ అందుకున్న విషయం తెలిసిందే. పెద్ద సినిమాలకే అసలు దెబ్బ ఆ తర్వాత యుట్యూబ్ ఛానల్ తో కొంతమంది సెలబ్రిటీల తో ఇంటర్వ్యూలు చేస్తూ కనిపించింది.

## ఉపాసన పాదాలను పట్టుకున్న రామ్ చరణ్..





రామ్ చరణ్ ఉపాసనల బంధం ఎంత క్యూట్‌గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భార్య భర్తలు ఎలా ఉండాలో వీరు పరోక్షంగా చెబుతుంటారు. భార్యాభర్తల్లో ఒకరికొకరు అర్థం చేసుకోవాలని, సహకరించుకోవాలని నేటి తరానికి చెప్పకనే చెబుతుంటారు. బాధ్యతల్ని పంచుకోవాలని ఉపాసన సలహా ఇస్తుంటారు. అన్యోన్య దాంపత్యానికి వీరిద్దరూ నిదర్శనంగా నిలుస్తున్నారని కామెంట్లు పెడుతున్నారు. ఎంత గ్లోబల్ స్టార్ అయినా కూడా భార్యకు భర్తే కదా? అంటూ కామెంట్లు పెడుతున్నారు. రామ్ చరణ్ ఎంత డౌన్ టు ఎర్త్‌గా ఉంటాడు.. భార్యకు ఎంత విలువ ఇస్తాడు అని చెప్పడానికి ఇదొక నిదర్శనం అంటూ మెగా ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ వీడియోని ఎవరు తీశారు? ఎలా బయటకు వచ్చిందన్నది మాత్రం తెలియడం లేదు. రామ్ చరణ్, ఉపాసనలు ఎంత అన్యోన్యంగా ఉంటారు.. సంసార బాధ్యతల్ని ఎలా పంచుకుంటారు.. అన్నది అందరికీ తెలిసిందే. అత్యుత్తమ దాంపత్య జీవితాన్ని గడపడానికి ఉపాసన సలహాలు కూడా ఇస్తుంటారు. పరస్పర నమ్మకం, గౌరవం అనేది ఉండాలని, ఆధిపత్యం అనేది చూపించకూడదని, బాధ్యతల్ని పంచుకోవాలంటూ ఇలా ఉపాసన సలహాలు ఇస్తూ తమ బంధం గురించి చెబుతుంటారు. తామెప్పుడూ బాధ్యతల్ని పంచుకుంటామని, పరస్పరం గౌరవించుకుంటామని చెబుతుంటారు. ఇక ఇప్పుడు ఈ వీడియో మాత్రం నెట్టింట్లో ఫుల్ ట్రెండ్ అవుతోంది. రామ్ చరణ్ ప్రస్తుతం గేమ్ చేంజర్ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. రామోజీ ఫిల్మ్ సిటీలో అదిరిపోయే సీన్లను షూట్ చేస్తున్నాడని సమాచారం. హెలికాప్టర్ ఎంట్రీ షాట్ అదిరిపోయిందని ఇన్ సైడ్ టాక్. ఈ సినిమాను త్వరగా ఫినిష్ చేసి వెంటనే బుచ్చిబాబు ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని రామ్ చరణ్ చూస్తున్నాడు.

# ఉల్లి కోసం కేంద్ర సర్కార్ ప్రత్యేక ప్రణాళిక...!



న్యూఢిల్లీ: ప్రస్తుతం ఉల్లి ధరలు అదుపులో ఉన్నప్పటికీ భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసింది. ఉల్లి ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ఫూల్‌ప్రూఫ్ ప్లాన్‌ను రూపొందించింది. ఆ తర్వాత ఉల్లికి సంబంధించి సంక్షోభం ఏర్పడినా సామాన్యులు మాత్రం కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గతేడాది ఉల్లి ధరలు సామాన్య ప్రజలను కంటతడి పెట్టించాయి. ధరలను నియంత్రించేందుకు, అలాగే ఉల్లి కొరత లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఉల్లికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక రూపొందించిందో చూద్దాం.. ప్రభుత్వం ఈ ఏడాది ఐదు లక్షల టన్నుల ఉల్లిని బఫర్ స్టాక్ కోసం కొనుగోలు చేయాలని యోచిస్తోంది. ధరలు పెరిగినప్పుడు వాటిని నియంత్రించడానికి దీనిని ఉపయోగించవచ్చు. ప్రభుత్వం తరపున ఎన్‌సిసిఎఫ్ (నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్), నాఫెడ్ (నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) వంటి ఏజెన్సీలు ఉల్లిని కొనుగోలు చేయనున్నాయని వర్గాలు తెలిపాయి. ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత ఏడాది ఐదు లక్షల టన్నుల బఫర్ స్టాక్‌ను రూపొందించింది. ఇందులో ఇంకా లక్ష టన్నులు అందుబాటులోనే ఉన్నాయి. బఫర్ స్టాక్ నుండి రాయితీ ధరలకు ఉల్లిపాయలను విక్రయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ధరలను నియంత్రించడంలో సహాయపడిందని వర్గాలు తెలిపాయి. ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేతపై ప్రభుత్వం ఈ నెలాఖరులో నిర్ణయం తీసుకోనుంది. ఈ నిషేధం మార్చి 31 వరకు ఉంటుంది. 2023-24లో ఉల్లి ఉత్పత్తి తగ్గుతుందన్న అంచనాల మధ్య బఫర్ స్టాక్‌ను రూపొందించాలనే ప్రభుత్వ ప్రణాళిక వచ్చింది.

# అందుబాటు గృహాలకు స్థలాలు కేటాయించండి...!

హైదరాబాద్: సామాన్య, మధ్యతరగతి వర్గాల సొంతింటి కలను నిజం చేయాలంటే అందుబాటు గృహాలను నిర్మించాలి. చందన్‌వెల్లి, కొత్తూరు వంటి పలు ప్రాంతాలలో తయారీ రంగం అభివృద్ధి చెందింది.ఆయా ప్రాంతాలలో రూ.50 లక్షల లోపు ధర ఉండే అఫర్డబుల్ హౌసింగ్‌కు డిమాండ్ ఉంది. కానీ, స్థలాలు అందుబాటులో లేవు. ప్రభుత్వం చొరవ తీసుకొని రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను కల్పించడంతో పాటు స్థలాలను అందించాలని" భారత స్థిరాస్తి డెవలపర్ల సమాఖ్య (క్రెడాయ్) హైదరాబాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఐటీ, ఫార్మా రంగాలతో అభివృద్ధి పశ్చిమ హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమైంది. దీంతో ఆయా ప్రాంతాలలో లగ్జరీ ప్రా జెక్టులు ఎక్కువగా వస్తున్నాయి. ధరలు ఎక్కువగా ఉండటంతో సామాన్యుని సొంతింటి కల మరింత భారంగా మా రిందని, దీనికి పరిష్కారం అందుబాటు గృహాల నిర్మాణమేనని క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వీ రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఓఆర్ఆర్ చుట్టూ స్థలాలను గుర్తించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ఈ ప్రాజెక్టులను నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఆయా గృహాలను విక్రయిస్తామని పేర్కొన్నారు.




# వ్యాపార రంగంలో మహిళలకు సవాళ్లెన్నో..!



**న్యూఢిల్లీ :** మనదేశంలో మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం, సాధికారత కోసం ప్రయత్నిస్తూ ఎంట్రప్రెనార్‌షిప్ (వ్యవస్థాపకత) రంగంలోకి పెద్ద ఎత్తున వస్తున్నారు.వివిధ పరిశ్రమలలో తమదైన ముద్ర వేస్తున్న మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య పెరిగినప్పటికీ, వాళ్లకు సవాళ్లేమీ తక్కువగా లేవు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసే వినూత్న ఆలోచనలు ఉన్నప్పటికీ, చాలా మంది మహిళలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, నిధుల మద్దతును పొందడంలో అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ఈ అసమానతను, అంతరాన్ని తగ్గించడానికి పోటీ వ్యాపార రంగంలో అభివృద్ధి చెందడానికి మహిళా వ్యాపారవేత్తలను శక్తివంతం చేయడానికి తగిన మద్దతు, కార్యక్రమాలు అవసరం. 2021 సంవత్సరంలో పనిప్రదేశాల్లో మహిళల సంఖ్య 21 శాతం నుంచి 2023లో 26 శాతానికి చేరుకుందని, ఇది మంచి విషయమని గ్రేట్ ప్లేస్ టు వర్క్? సీఈఓ యశస్విని రామస్వామి అన్నారు. పని ప్రదేశాల్లో తగిన వసతులను పెంపొందించడంలో భారతదేశం గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, సామాజిక-, ఆర్థిక అవరోధాలు ఇప్పటికీ తొలగిపోలేదని అభిప్రాయపడ్డారు. వాళ్లు మరింత శక్తివంతంగా మారే వాతావరణాన్ని సృష్టించాలని రామస్వామి అన్నారు. మహిళలకు అనుకూలమైన పని వాతావరణాన్ని నిర్మించిన సంస్థలు చాలా లాభపడతాయని, ఉత్పాదకత ఎక్కువగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. యెస్ మేడమ్ సహ-వ్యవస్థాపకురాలు ఆకాంక్ష విష్ణోయ్ మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి చెందడానికి సహాయక వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఈ అడ్డంకులను పరిష్కరించవచ్చని అన్నారు. నిధుల సేకరణ విషయంలో మహిళా పారిశ్రామికవేత్తలు చాలా సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నిధుల ప్రక్రియలో లింగ పక్షపాతం బాగా ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. దాదాపు 62 శాతం మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఏదో ఒక రకమైన పక్షపాతాన్ని అనుభవిస్తున్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, నిధుల మద్దతును పొందడానికి మహిళలు తంటాలు పడుతున్నారు.

# కస్టమర్లకు షాకిచ్చిన ఆ బ్యాంకు

## క్రెడిట్ కార్డులపై నిబంధనలు మార్చింది




ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్స్ నిబంధనలు మారిపోతున్నాయి. కొత్త కొత్త రూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నాయి బ్యాంకులు. గతంలో క్రెడిట్ కార్డు కావాలంటే ఎంతో ప్రాసెస్ ఉండేది. కార్డు పొందాలంటే అంతా ప్రాసెస్ పూర్తయిన తర్వాత కార్డు అందాలంటే కొన్ని రోజుల సమయం పట్టేది. కానీ ఇప్పుడు అలా లేదు. కేవలం ఫోన్‌ల ద్వారా ప్రాసెస్ పూర్తి చేసి తక్కువ సమయంలోనే చిరునామాకు పంపించేస్తున్నారు. అయితే. ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్స్ నిబంధనలు మారిపోతున్నాయి. కొత్త కొత్త రూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నాయి బ్యాంకులు. గతంలో క్రెడిట్ కార్డు కావాలంటే ఎంతో ప్రాసెస్ ఉండేది. కార్డు పొందాలంటే అంతా ప్రాసెస్ పూర్తయిన తర్వాత కార్డు అందాలంటే కొన్ని రోజుల సమయం పట్టేది. కానీ ఇప్పుడు అలా లేదు. కేవలం ఫోన్‌ల ద్వారా ప్రాసెస్ పూర్తి చేసి తక్కువ సమయంలోనే చిరునామాకు పంపించేస్తున్నారు. అయితే క్రెడిట్ కార్డులపై వివిధ రకాల ఆఫర్లు, నిబంధనలు ఉంటాయి. అలాంటి కార్డులలో ఇప్పుడు నిబంధనలు మారుస్తున్నాయి బ్యాంకులు. చాలా బ్యాంకులు తమ క్రెడిట్ కార్డులపై కనిపించే ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ నిబంధనలను మార్చడం ప్రారంభించాయి. యెస్ బ్యాంక్ కార్డుదారులు దేశీయ విమానాశ్రయ లాంజ్లను యాక్సెస్ చేయడానికి సవరించిన షరతులను త్వరలోనే పాటించాల్సి ఉంటుంది. ఈ మార్పులు అన్ని యస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులకు వర్తిస్తాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఐడీఎఫ్‌సీ, ఫస్ట్ బ్యాంక్, ఎస్బీఐ కార్డ్, మరికొన్ని క్రెడిట్ కార్డ్ హెూల్డర్లు 2023 లో చూసిన మార్పులను ఇది పోలి ఉంటుంది. ముఖ్యంగా భారత్ లోని ఎయిర్ పోర్ట్ లాంజ్ లకు యాక్సెస్ తగ్గించే విషయంలో ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ నిబంధనలను మార్చి, క్రెడిట్ కార్డులపై కనీస వ్యయ నిబంధనలను పెంచారు. ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ పై ఖర్చు చేయడానికి కొత్త నిబంధనలు: ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ పూర్తయిన తరువాత మాత్రమే అందుబాటులో ఉంటుంది ఏప్రిల్ 1 నుంచి యెస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు హెూల్డర్లు క్యాలెండర్ క్వార్టర్లో రూ .10,000 లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడం ద్వారా కాంప్లిమెంటరీ లాంజ్లకు ప్రాప్యత పొందుతారు. అంటే గత త్రైమాసికంలో చేసిన ఖర్చు తర్వాతి త్రైమాసికానికి యాక్సెస్ ను అన్ లాక్ చేస్తుంది. ఉదాహరణకు, ఏప్రిల్-జూన్ 2024 త్రైమాసికంలో కాంప్లిమెంటరీ లాంజ్ యాక్సెస్ కోసం, 21 డిసెంబర్ 2023 నుండి 20 మార్చి 2024 త్రైమాసికం మధ్య కనీసం రూ .10,000 ఖర్చు చేయాలి. అదేవిధంగా, జనవరి-మార్చి 2024 త్రైమాసికంలో డొమెస్టిక్ లాంజ్ ఉపయోగించడానికి మీరు సెప్టెంబర్ 21, 2024 నుండి డిసెంబర్ 20, 2024 మధ్య కనీసం రూ .10,000 ఖర్చు చేయాలి.

# మహిళల కోసం ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక పథకాలు...!



ఈ రోజుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. చరిత్ర పుటల్లో ఇది చదివితే అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి మీకే తెలుస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. ఆనాటి చరిత్ర 1908వ సంవత్సరంతో ముడిపడి ఉందని చెబుతారు. నివేదికల ప్రకారం, 20వ శతాబ్దంలో అమెరికా, ఐరోపాలో కార్మికుల ఉద్యమం మధ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవం పుట్టింది.

ఆ రోజుకి పూర్తి గుర్తింపు రావడానికి చాలా సంవత్సరాలు. ఈ రోజుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. చరిత్ర పుటల్లో ఇది చదివితే అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి మీకే తెలుస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు.

ఆనాటి చరిత్ర 1908వ సంవత్సరంతో ముడిపడి ఉందని చెబుతారు. నివేదికల ప్రకారం, 20వ శతాబ్దంలో అమెరికా, ఐరోపాలో కార్మికుల ఉద్యమం మధ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవం పుట్టింది. ఆ రోజుకి పూర్తి గుర్తింపు రావడానికి చాలా సంవత్సరాలు పట్టింది. మహిళలు తమ పనివేళలపై పరిమితి విధించాలని ఉద్యమంలో కోరారు. మొదటి ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగా రష్యాలో మహిళలు మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మనం ఈ దినోత్సవాన్ని జరుపుకుని నేటికి 116 సంవత్సరాలు. గతంలో కంటే ఇప్పుడు మహిళలు మరింత సాధికారత సాధించారు. ఆమె వ్యాపారం చేస్తోంది.

# పొదుపు చేయడంలో మహిళలే మహారాణులు.. పెట్టుబడి సమ్మేళనంతో షాకింగ్ లాభాలు



పెట్టుబడి పెట్టడంతో పాటు క్లిష్టమైన కుటుంబ ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో మహిళలు ముందుంటారు. అయితే ఆర్థిక నిర్వహణలో ఇటువంటి చాతుర్యంతో, పవర్ కాంపౌండింగ్‌ని ఉపయోగించి వారి చిన్న పొదుపు నుండి గణనీయమైన సంపదను సృష్టించడం ద్వారా వారు అద్భుతాలు చేయగలరని నిపుణులు వాదిస్తున్నారు. ముఖ్యంగా స్త్రీలు పెట్టుబడిని వివిధ పథకాల్లో పెట్టడం వల్ల మంచి రాబడి వస్తుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. భారతీయ సమాజంలో స్త్రీలకు ఓ విశిష్టమైన ప్రత్యేకత ఉంది. అయితే ఆర్థిక విషయాలు వచ్చేసరికి చాలా మంది ఆడవాళ్లను చిన్నచూపు చూస్తూ ఉంటారు. కానీ చాలా కుటుంబాల్లోస్త్రీలు ఆర్థిక విషయాల నిర్వహణలో ముందుంటారు. అయితే పెట్టుబడి పెట్టడంతో పాటు క్లిష్టమైన కుటుంబ ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో మహిళలు ముందుంటారు. అయితే ఆర్థిక నిర్వహణలో ఇటువంటి చాతుర్యంతో, పవర్ కాంపౌండింగ్‌ని ఉపయోగించి వారి చిన్న పొదుపు నుండి గణనీయమైన సంపదను సృష్టించడం ద్వారా వారు అద్భుతాలు చేయగలరని నిపుణులు వాదిస్తున్నారు. ముఖ్యంగా స్త్రీలు పెట్టుబడిని వివిధ పథకాల్లో పెట్టడం వల్ల మంచి రాబడి వస్తుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కాబట్టి మహిళా దినోత్సవం రోజున మహిళలు పాటించే కాంపౌండింగ్ వల్ల కలిగే లాభాలను తెలుసుకుందాం. కాంపౌండింగ్ కాంపౌండింగ్ అనే ప్రక్రియ ద్వారా పెట్టుబడి విలువ కాలక్రమేణా విపరీతంగా పెరుగుతుంది. ప్రారంభ సమయం నుంచి వడ్డీ లేదా లాభాలు తదుపరి ఆదాయాలను ఉత్పత్తి చేస్తాయి. కాంపౌండింగ్‌కు సంబంధించిన శక్తి సంపద సృష్టిపై మాయా ప్రభావాన్ని చూపుతుంది. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మంచి కారణంతో దీనిని ప్రపంచంలోని ఎనిమిదో అద్భుతంగా పేర్కొన్నాడు. కాంపౌండింగ్‌ను ఉపయోగించడం కాంపౌండింగ్‌కు సంబంధించిన యొక్క శక్తిని ఉపయోగించడంలో రెండు విషయాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రారంభ సమయంతో పాటు దీర్ఘకాలిక ఆర్థిక నిబద్ధత అధిక లాభాలను పొందడంలో సాయం చేస్తుంది. తరచుగా మహిళలు వారి రోజువారీ ఖర్చుల నుండి చిన్న మొత్తాలను ఆదా చేస్తారు. కప్‌బోర్డ్‌లలో ఉంచే బదులు మ్యూచువల్ ఫండ్స్ వంటి సాధనాల్లో పెట్టుబడి పెడితే వారికి మతిపోయే రాబడి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాంపౌండింగ్‌కు సంబంధించిన శక్తికి ఆధారాన్ని సృష్టించడానికి సమయం కావాలి.

# పెరుగుతున్న ఫారెక్స్ నిల్వలు...!



**న్యూఢిల్లీ :** దేశ ఫారెక్స్ నిల్వలు ఈ నెల 1 తో ముగిసిన వారంలో 6.55 బిలియన్ డాలర్లు పెరిగి 625.626 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతకు ముందు వారంలో 2.975 బిలియన్ డాలర్లు పెరిగి 619.072 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఫారెక్స్ నిల్వలు 2021 అక్టోబర్‌లో 645 బిలియన్ డాలర్ల దగ్గర ఆల్ టైమ్ రికార్డ్‌ను నమోదు చేశాయి. ఆ తర్వాత ఈ లెవెల్‌ను టచ్ చేయలేదు. డాలర్ బలపడడంతో మారకంలో రూపాయి విలువ కిందటేడాది తగ్గింది.ఫారెక్స్ మార్కెట్‌లో వోలటాలిటీని తగ్గించేందుకు ఆర్‌బీఐ డాలర్లను అమ్మడం మొదలు పెట్టింది. దీంతో కిందటేడాది ఫారెక్స్ రిజర్వ్‌లు బాగా తగ్గాయి. తాజాగా పుంజుకుంటున్నాయి. ఫారెక్స్ నిల్వల్లో మేజర్ పార్ట్ అయిన ఫారిన్ కరెన్సీ అసెట్స్ ఈ నెల 1 తో ముగిసిన వారంలో 6.043 బిలియన్ డాలర్లు పెరిగి 554.231 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఫారిన్ కరెన్సీ అసెట్స్‌ను డాలర్లలో తెలియజేస్తున్నప్పటికీ, యూరో, పౌండ్, యెన్ వంటి ఇతర దేశాల కరెన్సీలు కూడా ఇందులో కలిసి ఉంటాయి.

## కొత్త ఇసిల నియామకాలపై
# సుప్రీంకోర్టుకు కాంగ్రెస్..

న్యూఢిల్లీ: కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని 2023లో తీసుకువచ్చిన చట్టం ప్రకారం చేపట్టకుండా కేంద్ర ప్రభుత్వాన్ని నిలువరించాలని కోరుతూ సుప్రీంకోర్టులో సోమవారం ఒక పిటిషన్ దాఖలైంది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని సవాలు చేస్తూ గతంలో టిపిషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్ సోమవారం మరో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం, మరో ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ కావడంతో రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఇసి), ఇతర ఎన్నికల కమిషన్ల నియామాకాలకు సంబంధించి కేంద్ర ప్రభ ఉత్వం 2023లో తీసుకువచ్చిన చట్టాన్ని సవాలు చేస్తూ జయా ఠాకూర్ గతంలో సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉంది. పెండింగ్ ఉన్న తన పిటిషన్‌పై సుప్రీంకోర్టు జనవరి 12న నోటీసులు జారీచేసిందని, అయితే ఇంతలోనే ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ 2024 మార్చి 9న రాజీనామా చేయగా దాన్ని రాష్ట్రపతి ఆమోదించినట్లు ప్రకటన విడుదల వెలువడిందని తన తాజా పిటిషన్‌లో జయా ఠాకూర్ తెలిపారు. త్వరలోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని వెంటనే చేపట్టవలసి ఉందని ఆమె తెలిపారు. ఎన్నికల




కమిషనర్ల నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు 2023 మార్చి 2న అనూప్ బారన్‌వాల్ వర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో స్పష్టమైన తీర్పు ఇచ్చిందని ఆమె కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఈ నియామకాలను చేపట్టాలని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొందని ఆమె తెలిపారు. దీని ప్రకారం వెంటనే ఎన్నికల కమిషనర్ల నియామకాలు చేపట్టాలని ప్రతివాదులను(కేంద్ర ప్రభుత్వం) ఆదేశించాలని ఆమె సుప్రీంకోర్టును తన పిటిషన్‌లో అర్థించారు.

# మోడీ 'వారంటీ' ముగిసింది: జైరామ్ రమేష్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ సోమవారం ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. 'మోడీ గ్యారంటీ'పై ఆయన'నిరంతరాయంగా సాగిస్తున్న ప్రచారం' వాస్తవాన్ని మార్చజాలదని, ఎన్నికలలో విజయానికి తనకు అవసరమైనదంతా ఆయన చెబుతుంటారని కాంగ్రెస్ విమర్శించింది. ఆయన'వారంటీ' ముగిసిందని పార్టీ అన్నది. తన 'గ్యారంటీల' ప్రయోజనాల గురించి ప్రధాని ఊదరగొడుతూ దేశమంతా తిరుగుతున్నారని, ఆయన ఇప్పటికే ఒక దశాబ్దంగా అధికారంలో ఉన్నందున తన హయాంలో ఇచ్చిన పది గ్యారంటీల పరిస్థితి ఏమిటి అన్నది జనం విశ్లేషించుకోవాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అన్నారు. ప్రతి సంవత్సరం భారతీయ యువజనుల కోసం రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ప్రధాని మోడీ వాగ్దానం చేశారని, కాని నిరుద్యోగిత 'అన్యాయ్ కాల్' కింద భారత్‌లో 45 ఏళ్ల గరిష్ఠానికి చేరిందని రమేష్ ఆరోపించారు. 2014 దరిమిలా నిరుద్యోగుల సంఖ్య ఒక కోటి నుంచి నాలుగు కోట్లకు పెరిగిందని, ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి 'వేతనం లేని ఇంటి పని, పకోడా అమ్మకాలను ఉద్యోగాలుగా' పేర్కొన్నదని రమేష్ తన 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు. 2022 నాటికల్లా రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తామని 2016 ఫిబ్రవరి 28న మోడీ వాగ్దానం చేశారని, కాని రైతుల అసలు ఆదాయం ఏడాదికి కేవలం రెండు శాతం పెరిగిందని, 2022 నాటికి రెట్టింపు కావడానికి అవసరమైన సాలుకు 12 శాతాన్ని అది చేరుకోలేదని రమేష్ విమర్శించారు. 'ఇంకా చెప్పాలంటే తగినంత ఎంఎస్‌పి లేని కారణంగాను, పెరుగుతున్న ముడి వస్తువుల ఖర్చుల వల్ల వ్యవసాయ సంక్షోభం విస్తృతమై రైతుల రుణభారం 60 శాతం మేర పెరిగింది. ఈపరిస్థితుల్లో 2014 నుంచి దాదాపు లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు' అని ఆయన ఆరోపించారు. ప్రతి భారతీయుని బ్యాంక్



ఖాతాలో రూ. 15 లక్షల గుప్త ధనం డిపాజిట్ చేయగలమని మోడీ వాగ్దానం చేశారని, కాని ఆ 'గ్యారంటీ'ని హోమ్ శాఖ మంత్రి అమిత్ షా 2015 ఫిబ్రవరి 5న ఒక 'జుమ్లా'గా ఒప్పుకున్నారని రమేష్ విమర్శించారు. 'వాస్తవానికి మోడీ ప్రభుత్వం గుప్త ధనం కట్టడిలో పూర్తిగా విఫలమైంది. పెద్ద నోట్ల రద్దు వైఫల్యం తరువాత చలామణీలో ఉన్న నగదులో 99.3 శాతం ఆర్‌బిఐకి తిరిగి వచ్చింది. ఆలోగా నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ వంటి వంచకులు వేల కోట్ల రూపాయలు పిండుకుని తమ గుప్త ధనంతో దేశం నుంచి పరారయ్యారు' అని రమేష్ ఆరోపించారు. చైనాపై కన్నెర్ర చేస్తామని మోడీ వాగ్దానం చేశారని, కాని, ఆ దేశం 'ప్రస్తుతం రెండు వేల చదరపు కిలో మీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించింది' అని కూడా ఆయన ఆరోపించారు. తాను అధికారంలో ఉండగా రిజర్వేషన్ల 'జోలికి ఎవ్వరూ రాజాలరు' అని ప్రధాని మోడీ చెప్పుకున్నారని రమేష్ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి అభ్యర్థుల కోసం టీచింగ్ ఉద్యోగాల రిజర్వేషన్ రద్దుకు యుజిసి గత జనవరిలో ముసాయిదా మార్గదర్శక సూత్రాలు జారీ చేసిందని రమేష్ తెలియజేశారు.

## ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్న సీఎం జగన్..
# సభలు, సమావేశాలు ఎలా ప్లాన్ చేశారంటే

అమరావతి: ఏపీలో ఎన్నికల ప్రచారాలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రంగం సిద్ధం చేశారు. ఎన్నికల క్యాంపైన్లో భాగంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనలు చేపట్టనున్నారు. దీంతో 2024



ఎన్నికల స్పీచ్ ఎలా ఉండబోతుంది అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ఏపీలో ఎన్నికల ప్రచారానికి వైసీపీ అధినేత సిద్ధమవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే పొలిటికల్ హీట్ రాజుకున్న నేపథ్యంలో ఇక ప్రచార పర్వం త్వరలోనే మొదలు పెట్టబోతున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఇప్పటికే సిద్ధం సభల పేరుతో ప్రాంతాల వారీగా సభల్లో పాల్గొన్న ఆయన ఎన్నికల క్యాంపెయిన్ ఈ నెలలోనే ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే సిద్ధం సభలతో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ క్యాడర్లో జోష్ నింపిన ఆయన తాజాగా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన వెంటనే తన రోజువారి ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచి విపక్షాలపై విమర్శల డోస్ పెంచి దూసుకెళ్ళనున్నారు. ఇక ఎన్నికల క్యాంపెయిన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని నియోజకవర్గాల్లో ఎన్ని రోజులు పర్యటించాలి. ఏ జిల్లాలో ఎప్పుడు పర్యటించాలి, సభలు ఎక్కడ నిర్వహించాలి, రోడ్ షోలను ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానికి సంబంధించి ప్లాన్ ఇప్పటికే ఖరారైంది.

ఈ నేపథ్యంలో ఒకే రోజు వేరు వేరు ప్రాంతాల్లో వేర్వేరు సభలు నిర్వహించేలాగా ఏర్పాట్లు చేస్తుంది వైసీపీ. ఏపీలో కీలకమైన నియోజకవర్గాలను టచ్ చేస్తూనే ఆయా నియోజకవర్గాల్లో వైఎస్ జగన్ ప్రచారం ఉండేలాగా ప్లాన్ రూపొందిస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి 151 నియోజకవర్గాల్లో విజయ బావుటా ఎగురవేసిన వైసీపీ.. ఇప్పుడు తాజాగా ఎన్నికల ప్రచారంలో వై నాట్ 175 నినాదాన్ని మరోసారి ప్రజల్లోకి తీసుకొని వెళ్లబోతోంది. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ నమోదు చేసిన విజయాన్ని మరోసారి రిపీట్ చేయాలని భావిస్తోంది. అందులో భాగంగానే ప్రచారాన్ని ఉధృతం చేస్తూ రోడ్ షోలు, సభలతో విస్తృతంగా ప్రజలకు దగ్గర అయ్యేందుకు షెడ్యూల్ ఫిక్స్ చేసింది. ఎన్నికల కోసం రోజుకు రెండు లేదా మూడు సభలు సమావేశాలతో పాటు రోడ్ షోలో పాల్గొనడంతో పాటు తాము గతంలో కైవసం చేసుకోలేకపోయిన నియోవర్గాలలో ఈసారి పాగా వేయాలని చూస్తుంది. ఈ ఎన్నికల వేదికగా వై నాట్ 175 నినాదాన్ని బలంగా తీసుకొని వెళ్లడంతో పాటు.. ఈ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం, పొత్తులతో వస్తున్న విపక్షాల విధానాన్ని తూర్పారాపట్టబోతున్నారు వైఎస్ జగన్. ఏపీలో నెలకొన్న తాజా రాజకీయ సమీకరణాల నడుమున వైసిపి తరఫున ప్రచారంలో కొత్త పుంతలు తొక్కేలా జగన్ ప్రసంగం ఉండబోతోంది. తమ పర్యటనలో మ్యానిఫెస్టోను వైఎస్ జగన్ ప్రకటించే అవకాశం ఉంది. నాడు-నేడు పేరుతో సంక్షేమం, అభివృద్ధి అంశాలను ఇటీవల ప్రజల్లోకి తీసుకెళుతున్న వైసీపీ అధినేత.. అదే ఫార్ములాను మరోసారి ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేలా స్పీచ్?ను తయారు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి 2019 ఎన్నికల్లో తన స్పీచ్?లతో ప్రజలకు చేరువైన జగన్.. ఈ ఎన్నికల ప్రచారంలో అంతే దూకుడుతో తన ప్రసంగాన్ని ఉండేలా చూసుకుంటున్నారు. గత ఎన్నికల్లో సమస్యలను ఎలివేట్ చేస్తూ అధికారంలోకి వచ్చి.. ఇచ్చిన హామీలు ఎలా అమలు చేశామో వివరించనున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం ఏ రకంగా చుపామో అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లబోతున్నారు వైఎస్ జగన్.


# దేశాభివృద్ధిపైనే నిత్యం బిజెపి దృష్టి



హైదరాబాద్: దేశాభివృద్ధిపైనే బిజెపి దృష్టి ఎప్పుడూ ఉంటుందని, విపక్ష పార్టీల దృష్టి ఎన్నికలపై ఉంటుందని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం తమ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో శంకర్‌పల్లి పట్టణ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా ఆధ్వర్యంలో రెండు వందల మంది కార్యకర్తలు, సర్పంచ్ ఇంద్ర, లక్ష్మణ్ ఆధ్వర్యంలో వంద మంది కార్యకర్తలు కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఒక విజన్‌తో పని చేసేది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ప్రజాస్వామ్యంలో మార్పులు సహజమని, ప్రజలు మెచ్చిన ప్రభుత్వాలు వస్తాయని దేశ, విదేశాలలో ప్రధాని మోడీ పేరు మార్మోగుతుందన్నారు. అంతర్జాతీయంగా ఒక సర్వేలో గొప్ప ప్రధానమంత్రి ఎవరని అడిగితే 63 శాతం మంది నరేంద్ర మోడీ పేరు చెప్పారన్నారు. అమెరికా, బ్రిటన్, జపాన్, జర్మనీ దేశాధినేతలను కాదని, మోడీనే గొప్ప ప్రధానిగా పేర్కొన్నారన్నారు. భారతదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా ఎదుగుతుందన్నారు. తెలంగాణను ధనిక రాష్ట్రమని చెప్పి ధనమంతా కాళేశ్వరంలో కుమ్మరించారని బిఆర్‌ఎస్ నేతలను దుయ్యబట్టారు. దీంతో కెసిఆర్ కుటుంబ సభ్యులు ధనవంతులయ్యారని తెలిపారు. ఉచిత బియ్యం , వరికి మద్దతు ధర, సబ్సిడీపై యూరియా ఇస్తుంది మోడీయేనన్నారు. తెలంగాణకు అన్ని విధాల బిజెపి సహాయపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, విశ్వా రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గాయత్రి, రాజ కుమార్, రాజాచంద్ర, రాజేంద్ర సింగ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు సిఎఎ గుర్తొచ్చిందా?:
# ప్రతిపక్షాలు ఆగ్రహం

న్యూఢిల్లీ: పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ) అమలుపై మరి కొద్ది వారాలలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించడం పట్ల ప్రతిక్షాలు భగ్గుమన్నాయి. సిఎఎ అమలుపై ఎన్నికల ముందు ప్రకటన చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపాయి. 2019 డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించిన పౌరసత్వ సవరణ చట్టం కోసం నిబంధనలను ప్రకటించడానికి మోడీ ప్రభుత్వానికి నాలుగు సంవత్సరాల మూడు నెలలు పట్టిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి5ఇ జైరాం రమేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. తన ప్రభుత్వం వ్యాపారం తరహాలో నిర్ణీత కాల వ్యవధిలో పనిచేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ గొప్పలు చెబుతుంటారని, సిఎఎ నిబంధనల ప్రకటన విషయంలో ప్రధాని పచ్చి అబద్ధాలు చెబుతారని మరోసారి నిరూపితమైందని ఆయన విమర్శించారు. ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడి డడువును పొడిగించాలని కోరుతూ ఎస్‌బిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను నేటి ఉదయం సుప్రీంకోర్టు తోసిపుచ్చిందని, పత్రికలలో ఆ వార్త పతాక శీర్షిక కాకూడదనే దురుద్దేశంతోనే సిఎఎను మోడీ ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని ఆయన ఆరోపించారు. సిఎఎ నిబంధనలను ప్రకటించేందుకు తొమ్మిదిసార్లు పొడిగింపులు కోరిన కేంద్రం ఎన్నికల ముందు దీన్ని ప్రకటించడం వెనుక ఎన్నికలను పునరేకీకరణ చేయాలన్న కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అస్సాంలో ఈ కుట్రకు




ప్రభుత్వం పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. కాగా..పశ్చిమ బెంగాల్ ప్రజలు శాంతియుతంగా, వదంతులకు దూరంగా ఉండాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. సిఎఎ నిబంధనలను ఆరు నెలల క్రితమే ప్రకటించి ఉండవలసిందని ఆమె అభిప్రాయపడ్డారు. మంచి విషయాలు ఏవైనా అందులో ఉంటే తాము ఎల్లప్పుడూ ప్రశంసించడంతోపాటు మద్దతిస్తామని ఆమె తెలిపారు. అయితే దేశానికి వేటు చేయని దేన్నయినా తాము వ్యతిరేకిచండంతోపాటు తమ గళం విప్పుతామని ఆమె చెప్పారు. రంజాన్ ముందు ఈ ప్రకటన ఎందుకు చేయవలసి వచ్చిందో తనకు తెలుసునని ఆమె వ్యాఖ్యానించారు.

# శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అవార్డు

హైదరాబాద్: సర్వేలో జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి గుర్తింపు లభించిందని ఎయిర్పోర్ట్ అధికారులు తెలిపారు. 2023లో ప్రపంచవ్యాప్తంగా పాల్గొన్న 400 విమానాశ్రయాల్లో 2023 సంవత్సరానికి ఆసియా -పసిఫిక్ ప్రాంతంలో 'సంవత్సరానికి 15 నుంచి 25 మిలియన్ల ప్రయాణికుల (ఎంపిపిఎ)లో ఉత్తమ విమానాశ్రయం'గా హైదరాబాద్ విమానాశ్రయానికి ఎయిర్పోర్ట్ సర్వీస్ క్వాలిటీ (ఎఎస్క్యూ) అవార్డు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయంపై జిహెచ్ ఐఎఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ.. తమ విమానాశ్రయం నుండి వెళ్లే ప్రయాణికుల సంతృప్తి, అనుభవాన్ని తెలిపే ఈ గుర్తింపు తమకు గర్వకారణమని అన్నారు. తాము నిరంతరం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై పెట్టుబడి పెడుతున్నామని తెలిపారు. ఉద్యోగులు, విమానాశ్రయ భాగస్వాములందరికీ వారి అంకితభావం, అవిశ్రాంత కృషి, నిబద్ధతకు తాము ఈ గుర్తింపునకు రుణపడి ఉంటామని అన్నారు. ఎసిఐ వరల్డ్ డైరెక్టర్ లూయిస్ ఫలిప్ డిఒలివేరా మాట్లాడుతూ..ఎయిర్పోర్ట్ సర్వీస్ క్వాలిటీ (ఎఎస్క్యూ) అవార్డ్స్ అనేది ప్రయాణికులే స్వయంగా ఎంపిక చేసుకున్న ఎయిర్ పోర్ట్ కస్టమర్ ఎక్స్ పీరియన్స్ ఎక్సలెన్స్‌కు ప్రత్యేకమైన విజయమని అన్నారు. ఈ ప్రత్యేకతను గుర్తించి తమను వేరు చేస్తున్న జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అభినందనలు తెలిపారు. 2023లో సేకరించిన 5,95,000 సర్వేలలో, ప్రపంచవ్యాప్తంగా 90 విమానాశ్రయాలు 170 ఎఎస్క్యూ అవార్డులను గెలుచుకున్నాయని తెలిపారు. ఈ విమానాశ్రయం వరుసగా తొమ్మిది సంవత్సరాలు (2009 నుండి 2017 వరకు) టాప్ 3 గ్లోబల్ విమానాశ్రయాలలో తన స్థానాన్ని ప్రముఖంగా పొందిందని తెలిపారు.

# మణిపూర్‌లో క్రమంగా ప్రశాంత పరిస్థితులు

ఇంఫాల్ : మణిపూర్‌లో క్రమంగా ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయని, ముఖ్యంగా గడచిన నాలుగు నెలలుగా పరిస్థితిలో మెరుగుదల కానవస్తున్నదని ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ సోమవారం వెల్లడించారు. సంక్షేమ ప్రయోజనాల పంపిణీ కార్యక్రమంలో బీరేన్ సింగ్ మాట్లాడుతూ,'శాంతిని తిరిగి నెలకొల్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాం. నిరుడు మే 3న హింసాకాండ ప్రజ్వరిల్లిన తరువాత కాలంతో పోలిస్తే గడచిన నాలుగు నెలల్లో ప్రశాంతత తిరిగి నెలకొనసాగింది' అని చెప్పారు. నిరుడు మే3 నాటి ఘటనను సిఎం ప్రస్తావిస్తూ, విచారం వెలిబుచ్చారు. 'దురదృష్టవశాత్తు ఆ నాటి సంఘటనలు అనూహ్యం. ప్రభుత్వంపై ఆవిధంగా దాడులు జరుగుతాయని మేము ఊహించలేదు' అని ఆయన చెప్పారు. షెడ్యూల్డ్ తెగ హోదా కోసం మీతై సమాజం డిమాండ్‌కు వ్యతిరేకంగా అఖిల గిరిజన విద్యార్థుల యూనియన్ మణిపూర్ నిర్వహించిన ర్యాలీ గురించి బీరేన్ సింగ్ ప్రస్తావిస్తూ, 'విద్యార్థులకు సంబంధించిన మామూలు ర్యాలీ అది అని మేము భావించాం' అని తెలిపారు. అయితే, దాడులు ఒకటి రెండు చోట్ల మాత్రమే జరిగాయని, పర్వత జిల్లాల్లోని ఇతర



ప్రాంతాలలో సంఘటనలు ఏవీ జరగలేదని సిఎం తెలిపారు. 'ఆ సమయంలో భద్రత సిబ్బంది, పోలీసులను తగినంతగా మోహరించలేదు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com